కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం







సంపుటి :03, సంచిక :14 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఏప్రిల్ 27, 2025, పేజీలు -12, వెల -5/-

%Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు



## ఇస్రో సెమీక్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం



**తమిళనాడు,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** తమిళనాడులోని మహేంద్రగిరి వద్ద ఇస్రో ప్రొపల్సన్ కాంప్లెక్స్ (ఐపిఆర్‌సి) వద్ద స్వల్పకాలిక సెమీ క్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించినట్టు ఇస్రో

వివరాలు 2లో

## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి

- యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
- 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
- రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల వృద్ధి కొనసాగేలా తన ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో రిక్రూట్లకు 51 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్పనకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైల్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి,



ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని

వివరాలు 2లో






## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం,

వివరాలు 2లో

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్



**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా

వివరాలు 2లో

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

- ఎదురు కాల్పుల్లో 28 మంది మావోల హతం?



**ములుగు,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** తెలం గాణ -ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న

వివరాలు 2లో

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

- తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** సీతారా మ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని.. సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు

వివరాలు 2లో



## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

- తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు

వివరాలు 2లో

## గులాబీమయమైన ఓరుగల్లు

- రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి
- భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడు తున్నా యి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు- సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం

వివరాలు 2లో

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్ 26(తెలుగు వెలుగు):** విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి



పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

## ఇస్రో సెమీక్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. గత మార్చి 28న మొదటి క్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించగా, ఇది రెండో టెస్ట్. సెమీక్రయోజెనిక్ ఇంజిన్ టెస్ట్ కార్యక్రమాన్ని పరీక్షించడంలో ఇదో మైలురాయిగా ఇస్రో అభివర్ణించింది. కేవలం 3.5 నిమిషాల వ్యవధిలోనే ఈ పరీక్ష జరిగిందని పేర్కొంది. అన్ని యాంత్రిక వ్యవస్థలను పరీక్షించడమైందని తెలియజేసింది. ఈ సమయంలో ఇంజిన్ విజయవంతంగా ఇగ్నైట్ అయిందని, 60 శాతం తన పవర్ స్థాయిలో సక్రమంగా నిర్వహించడమైందని తెలిపింది. తక్కువ, ఎక్కువ ఒత్తిడితో టర్బో పంపులు పనిచేయడం, ప్రీబర్నర్, నియంత్రణ వ్యవస్థలు తదితర కీలకమైన వ్యవస్థలను నిర్వహించడం, ఇస్రో వివరించింది.

## పాకిస్తానీలు హైదరాబాద్ నుండి ఎక్కడున్నా వెళ్లిపోవాల్సిందే

- లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
- పోలీస్ శాఖ ఆదేశాలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** కేంద్ర హెూంశాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులను అందజేశారు. వారు షార్టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరపున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.



## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్‌ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావిస్తూ, దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు. ఈ ఏడాది యుపిఎస్‌సి పరీక్షలో ఐదుగురు అగ్రశ్రేణి అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలని, 90 లక్షల స్వయంసహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు)లో పది కోట్ల మందికి పైగా మహిళలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. భారత మహిళా శక్తి అధికార యంత్రాంగం నుంచి రోదసి, వైజ్ఞానిక రంగాలలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, గ్రామీణ మహిళల సాధికారతపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తోందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఆవిష్కరణల రంగాల్లో భారత వృద్ధికి యువత దోహదంచేసిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోడీ తెలియజేశారు. దేశ నిర్మాణానికి యువత చురుకుగా తోడ్పడుతుండగా దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. దేశంలోని యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు వృద్ధి చెందేందుకు తన ప్రభుత్వం ప్రతి ఒక్క చర్యా తీసుకుంటున్నదని మోడీ చెప్పారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, అవి యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నాయని, వారి ప్రతిభ ప్రదర్శనకు బహిరంగ వేదిక అవుతున్నాయని తెలిపారు.

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతు న్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనసులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగు తున్నాయి. ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారం తో మావోయిస్టుల కోసం భదత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలం గాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గులాబీమయమైన ఓరుగల్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడా నికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.







రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బలవిహార్ పార్క్ లో సుమారు 50.00 లక్షలతో నిర్మించనున్న మోడల్ కాంపౌండ్ వాల్ కొరకు ఈరోజు స్థానిక కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారి ఆధ్వర్యంలో పటాన్చెరు ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చెయ్యడం జరిగింది.వారితో స్థానిక గ్రామ నాయకులు,కాంగ్రెస్ నాయకులు.

## అంగన్వాడీ కేంద్రాల్లో సహజ సిద్ధ ఆకుకూరలు పంపిణీ



**తెలుగు – వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి/పెదపూడి):** నాడెప్ (న్యాచురల్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) కంపోస్టింగ్ పద్ధతిలో పండించిన ఆకు కూరలు అంగన్వాడీ కేంద్రాల్లో అందజేశారు.శనివారం కరకుదురు పంచాయతీ ఈవో ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో సహజ సిద్ధంగా పండించిన గోంగూర, తోటకూర, పాలకూర,చుక్కకూర కొత్తిమీర మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు అందజేసి పిల్లలకు పౌష్టికాహారంగా అందించాలని సూచించారు.









**పటాన్ చెరు నియోజకవర్గం నుండి చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బి.ఆర్.ఎస్ యువ నాయకులు సాయి చరణ్ గౌడ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గులాబీ రంగు ??కార్లను తన నివాసం నుండి జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు,పటాన్చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.ఈ కార్యక్రమం లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్.రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,BRSV కోఆర్డినేటర్ చిన్న, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ BRS పార్టీ నాయకులు శ్రీధర్ చారి,,యువ నాయకులు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు**

# బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి



బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో రేపు జరగబోయే ఈ మహాసభకు కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన పార్టీ, రాష్ట్ర సాధన తరువాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది అని వారు గుర్తు చేశారు. రజతోత్సవం ఒక వేడుక మాత్రమే కాకుండా, పార్టీ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు కీలకమైన కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ సభలో పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు గారు ముఖ్య ప్రసంగం చేస్తారని, రాష్ట్ర ప్రజల ఆవశ్యకతలు, అభివృద్ధి లక్ష్యాలను వివరించే అవకాశం ఉందని వారు చెప్పారు.ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ సభ మాధ్యమంగా ఉంటుందని నాయకులు తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, కులవృత్తి పథకాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రాష్ట్రానికి మారుమూల గ్రామాల వరకూ అభివృద్ధిని చెందయని వారు వివరించారు.ఈ సభకు మండలంలో ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని, ప్రచారం చేసి, జనాలను తరలించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రజతోత్సవ సభ పార్టీ గర్వకారణం మాత్రమే కాకుండా, వచ్చే ఎన్నికల దిశగా పార్టీ సన్నద్ధతను చూపించే వేళగా ఉంటుందని నేతలు చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ సభలో పాల్గొనడం ద్వారా పార్టీ పట్ల తన నిబద్ధతను చాటుకోవాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో మరింత బలమైన తెలంగాణ కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రేపు జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కెసీఆర్ సైకత శిల్పాన్ని వేయించిన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి

- **బిఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా కెసిఆర్ సైకత శిల్పం**
- **అభినంధించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్**




బీఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కెసీఆర్ మీద అభిమానంతో సైకత శిల్పాన్ని ఒడిశాలోని గోల్డెన్ బీచ్‌లో రూపొందించారు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సి, షాద్ నగర్ నేత నాగరకుంట నవీన్ రెడ్డి. ఈ సైకత శిల్పంలో కెసీఆర్ మా కోసం నువ్వు నిలబడ్డావు నీకోసం మేము నిలబడతాం అని బీఆర్ఎస్ 25 ఏళ్ల ప్రస్థానానికి సంబంధించిన వివరాలన్నీ పొందుపరిచారు.కెసీఆర్ సైకత శిల్పాని రూపొందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ అభినందించారు.పార్టీ ప్రస్థానాని వివరించేలా సైకత శిల్పం బాగుందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు.ఒడిశాలోని పూరీ గోల్డెన్ బీచ్‌లో ప్రముఖ సైకత శిల్పుల ఆధ్వర్యంలో దీనిని రూపొందించడం జరిగిందని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి వివరించారు

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- **భక్తులకు అన్నదానం చేసిన బెంది శ్రీనివాస్ రెడ్డి, స్వరూప దంపతులు మరియు కిష్టాపురం లక్ష్మి నిఖిల్ బాబు గౌడ్, నవీన దంపతులు**





**షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ కి చెందిన బెంది శ్రీనివాస్ రెడ్డి, స్వరూప దంపతులు మరియు నిజామాబాద్ నవీపేట గ్రామానికి చెందిన కిష్టాపురం లక్ష్మి నిఖిల్ బాబు, నవీన దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన బెంది శ్రీనివాస్ రెడ్డి, స్వరూప దంపతులను మరియు కిష్టాపురం లక్ష్మి నిఖిల్ బాబు కుటుంబ సభ్యులను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, అన్నదానానికి సహకరిస్తున్న భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, సుప్ప కృష్ణయ్య, క్యాసెట్ శ్రీనివాస్, సతీష్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ సేన బీమారం గ్రామంలో నూతన మహిళా కమిటీ ఏర్పాటు



**షాద్ నగర్:** భీమారం గ్రామంలో పరుఖ్‌నగర్ మహిళా మండల అధ్యక్షురాలు జలజ గారి సారధ్యంలో నూతన మహిళా కమిటీ ఏర్పాటు సభ విజయవంతంగా జరిగింది. మహిళా శక్తి బలోపేతానికి, గ్రామాభివృద్ధిలో మహిళల పాత్రను మరింత విస్తరించేందుకు ఈ కమిటీ ఏర్పాటైంది.ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, జిల్లా యువత అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు సదర్ శ్రీను, నియోజకవర్గ అధ్యక్షులు శేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి గారు హాజరై, కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీకి అభినందనలు తెలిపారు.అతిథులు మాట్లాడుతూ,“మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు వచ్చి సమాజాన్ని మారుస్తున్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు అవుతున్న మహిళా కమిటీల ద్వారా సేవా కార్యక్రమాలు మరింత పటిష్ఠమవుతాయని, మహిళలకు నాయకత్వ గుణాలు పెంపొందుతాయని” అన్నారు.ఈ సభలో నందిగామ మండల అధ్యక్షులు మారుతి, నాయకురాలు బాలమణి, స్రవంతి, ఇతర మహిళా నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల ఉత్సాహం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం ద్వారా భీమారం గ్రామ మహిళల నూతన శక్తిని ప్రపంచానికి చూపించేందుకు మత్తు స్థాయి ఏర్పడిందని సభ ముగింపులో నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు..

# షాద్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌కు ఘనంగా సన్మానం



**షాద్ నగర్:** షాద్ నగర్ మున్సిఫ్ కోర్టులోని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వేణుగోపాల్ కు షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికుడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఆయన కార్యాలయంలో శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిందిస్థాయి కుటుంబం నుంచి ఈ స్థాయికి చేరుకున్న వేణుగోపాల్ ను ఆదర్శంగా తీసుకొని తమ గమ్యస్థానానికి చేరుకోవాలని యాదగిరి యాదవ్ పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రెసిడెంట్ గా నన్ను ఎన్నుకున్నా బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిప్పల వెంకటేష్ యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మధుసూదన్ , గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్లు ఇప్పించండి లేకపోతే పోరాటం తప్పదు: బీజేపీ అందే బాబయ్య



**షాద్‌నగర్:** పట్టణంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారిని ఉద్దేశించి ఆయన అన్నారు:“పేదల ఆకాంక్షల్ని తక్కువచేసే ప్రయత్నం వద్దు. వెంటనే అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలి. లేకపోతే బీజేపీ పార్టీ స్వయంగా బాధ్యత తీసుకుని, పేదల యొక్క అసలైన లబ్ధిదారుల జాబితా తయారుచేసి, ఇళ్ల పంపిణీ కోసం ప్రజలతో కలిసి ఉద్యమం చేపడుతుంది” అని హెచ్చరించారు.ఇళ్ల పంపిణీని ఆలస్యం చేయడం వల్ల పేదల ఆశలు చెదరిపోతున్నాయని, ప్రభుత్వం నెగ్లిజెన్స్ ఆగడాలను వెంటనే మానుకోవాలని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# నాకు పింఛన్ మంజూరు చేయండి కలెక్టర్ సారు నిన్ను రెండు చేతులతో వేడుకుంటున్న ఒక నిరుపేద ఆవేదన

- **9 ఏండ్లుగా మున్సిపాలిటీ చుట్టూ తురుగుతుంది**
- **కన్నీటితో నా అభ్యర్థన ఒక వితంతు మహిళ ఆవేదన**



**షాద్ నగర్ :** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిదిలో నెహ్రూ నగర్ కాలనీ కీ చెందిన వితంతు మహిళ తార బాయి 2016 లో తన భర్త మరణించాడు కానీ అప్పటి నుండి ఇన్ని అభ్యర్థనలు పెట్టిన మున్సిపాలిటీలో ఎన్నో సార్లు అప్లికేశన్లు ఇచ్చిన న్యాయం జరగలేదు గత 9 ఏండ్లుగా మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నా అధికారులు కానీ నాయకులు కానీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది అందుకే జిల్లా కలెక్టర్ గారికి అభ్యర్థన తెలియజేస్తుంది కూలి పని తార బాయ్ తన భర్త చేసనిపోయి 9 సంవత్సరాల నుండి పెన్షన్ రాకపోవడం గమనించదగ్గ విషయా%శీ% గత ప్రభుత్వం లో కాలేదు కొత్త ప్రభుత్వం వచ్చినాక ఎటువంటి పెన్షన్ లు నేటి వరకు అమలు కాలేదు ఇపుడైనా నాకు న్యాయం జరుగుతుంది అని తార బాయి ఆశభావం వ్యక్తం చేస్తుంది ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పెన్షన్ మంజూరు చేయగలరని ఆశ భావం వ్యక్తం చేస్తుంది వేచి చూడాలి అధికారులు ఎంత వరకు స్పందించి న్యాయం చేస్తారో

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు స్వాగతం పలికిన శివశంకర్ గౌడ్



**నందిగామ:** మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం – 2025 అవగాహన సదస్సు కార్యక్రమానికి విచ్చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి మరియు ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ కు స్వాగతం పలికిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్.

## అగ్నివీర్‌లో స్థానిక విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థి వడ్డే శ్రీకాంత్



ఇటీవల విడుదలైన జనవరి డ్యూటీ అగ్నివీర్ లో షాద్ నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పూడూరు మండలం పుడుకుర్తి గ్రామానికి చెందిన వడ్డె శ్రీకాంత్ ఎంపికయ్యాడు.. మద్రాస్ రెజిమెంట్ లో ట్రైనింగ్ కోసం ఈనెల 28న బయల్దేరి వెళ్తున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యం శ్రీకాంత్ ని అభినందించారు.. దేశానికి సేవ చేసే మహత్తర అవకాశం లభించిందని గ్రామస్థులు మిత్రులు శ్రేయోభిలాషులు శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పహల్గావ్ దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీలో ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో అల్విన్ కాలనీ డివిజన్ లోని మహాంకాళి నగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ శ్రీనగర్లోని పెహలగంలో జరిగిన ముస్కరుల దాడి పెరిగిపంద చర్యగా అభివర్ణించారు. భారతదేశాన్ని ధైర్యంగా ఎదుర్కోలేక పాకిస్తాన్ ముష్కరులు అమాయకుల ప్రాణాలు తీయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. మన దేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదనీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా నిలబడదాం అని పిలుపునిచ్చారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యువ నేత ఆసిఫ్ ఖాన్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బీ ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవం వేడుకల ముందు ఆ పార్టీ యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆసిఫ్ ఖాన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ త్వరలో కూకట్ పల్లి నుంచి తన ఆధ్వర్యంలో మరింత మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతారని అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమంలో పాలు పంచుకోవాలని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని పార్టీ బలోపేతానికి శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మూసా పేట మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, సంజీవ, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్ పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయానికి భారీ విరాళం

- చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి రూ" 27లక్షల విరాళం
- అభినందించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



**నందిగామ:** మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి రియల్ ఎస్టేట్ వ్యాపార వేత చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి 27 లక్షల భారీ విరాళాన్ని చెక్ ద్వారా గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హనుమంతుని జీవితమే మానవాళికి ఆదర్శమని.. హనుమంతుని దేవాలయం నిర్మాణమవుతున్న మందిరమే స్వాభిమాన సంకేతమని సర్వోత్తం రెడ్డి పేర్కొన్నారు. దేవలయానికి నిధి సమర్పణలో భాగంగా చేగూర్ గ్రామ ప్రజలకు స్వయంగా చెక్ అందజేయడం జరిగిందని వివరించారు.హనుమాన్ దేవాలయ నిర్మాణానికి సమర్పణ చేసే.. అదృష్టం నాకు రావడం పూర్వజన్మ సుకృతమేనని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అంజం గౌడ్, రాజు గౌడ్,మంకల శ్రీశైలం, ఆవుల శివ,పబ్బే నరేందర్, ఎల్లికట్టె కృష్ణయ్య , నిరంజన్ గౌడ్,భాస్కర్ గౌడ్,అన్నారం నర్సింహా,పబ్బే రవితేజ, వెంకట్ చారి,నరేష్,ప్రణవ్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌తో ఫోటో.. కొంత మంది కోరిక తీర్చిన రేవంత్!



కాంగ్రెస్ హైకమాండ్ తో రేవంత్ రెడ్డికి దూరం పెరిగిందని సంతోషంలాంటి వార్తల్ని నిరంతరం వండి వారుస్తూ స్వయం సంతృప్తి పడుతున్న వారికి కాస్త ఇబ్బందికరమైన వ్యవహారమే ఇది. రాహుల్ గాంధీ .. రేవంత్ ఏర్పాటు చేసిన భారత్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరయ్యారు. శుక్రవారమే రావాల్సి ఉన్నా కశ్మీర్ పర్యటనకు వెళ్లడంతో ఒక రోజు ఆలస్యంగా వచ్చారు. రాహుల్ రాకపోతే.. రేవంత్ పై ఎంత కోపం ఉంటే ఆయన రాలేదో కథలు కథలుగా చెప్పడానికి కొంత మంది రెడీ అయిపోయారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి.రాహుల్ గాంధీ, రేవంత్ మధ్య ప్రత్యేక బాండింగ్ ఉంది. అది భారత్ సమ్మిట్ లో ప్రత్యేకంగా కనిపించింది. రేవంత్ రెడ్డి ఏదో చేస్తున్నారని అందుకే హైకమాండ్ ఆయనను కలవ డం లేదని కొంత మంది గట్టిగా నమ్ముతున్నారో నమ్మించాలని ప్రయత్నిస్తున్నారో కానీ.. జోరుగా సాగి న ప్రచారాలన్నింటికీ చెక్ పడినట్లయింది. ఇప్పుడు కొత్త పద్దతిలో ఏమైనా ప్రచారం చేసుకుంటారో కానీ.. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ హైకమాండ్ మధ్య గ్యాప్ అనేది ఉండదని తేలిపోయింది.రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు ఎలా చేయాలో తెలుసు. అందుకే ఆయన తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రి అయ్యారు . అయితే కాంగ్రెస్ పై లేనిపోని అభిమానం చూపిస్తూ రేవంత్ ను మాత్రమే టార్గెట్ చేస్తూ ఏదో రాజకీయం చేయాలని అనుకున్నారు కానీ .. ఎక్కడికక్కడ తేలిపోతున్నారు.

## శ్రీ బి,ఏ,ఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా భారతీయ శిక్షణ మండల్ (బిఎస్ఎం) 56వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**షాద్‌నగర్:** శ్రీ బిజ్జు అనంతయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల,షాద్‌నగర్ మరియు భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ ప్రాంత సంయుక్త ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 26న (శనివారం) ఉదయం 11:00 గంటలకు బి,ఏ,ఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగరాజు,డైరెక్టర్, బి,ఏ,ఎం డిగ్రీ కళాశాల, షాద్‌నగర్ హాజరయ్యారు. ముఖ్య వక్తగా ప్రొఫెసర్ శివరాజ్ గారు, ఓయూ మాజీ రసాయన శాస్త్ర ప్రొఫెసర్, యూజీసీ మాజీ సభ్యులు మరియు భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు ప్రసంగించారు.ప్రత్యేక వక్తలుగా ప్రొఫెసర్ కె. మధుకర్ (ఓయూ మాజీ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్, వ్యవస్థాపక దినోత్సవ సమన్వయకర్త), డా. సతీష్ రాయికింది గారు (నిజాం కళాశాల ఆర్థికశాస్త్ర ఉపాధ్యాయులు మరియు కో-కోఆర్డినేటర్), డా. రాజశేఖర్ (పాలమూరు యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్) ప్రసంగించారు. బి,ఏ,ఎం కళాశాల డైరెక్టర్లు శ్రీనివాస్,నీరటి మచేందర్,పిట్టల రాజు, మనీవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సీనయ్య,మరియు శ్రీమతి అమృతవల్లి గార్లు సైతం కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. సుమారు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతిచెందిన పర్యాటకులకి నివాళులు అర్పిస్తూ, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. సతీష్ రాయికింది గారు ధ్యేయ శ్లోకం మరియు ధ్యేయ వాక్యం ఉచ్చరించి, భారతీయ శిక్షణ మండల్ (బిఎస్ఎమ్) లక్ష్యాలు మరియు దిశను వివరించారు.ముఖ్య అతిథి ఈ. నాగరాజు యువతలో విద్య యొక్క ప్రాముఖ్యతను, నైతిక విలువల అవసరాన్ని వివరించారు. శ్రీ శ్రీనివాసు గారు ప్రాచీన గురుకుల విద్యా విధానం నుండి ఆధునిక భారతీయ విద్యా విధానం వరకు జరిగిన పరిణామాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రత్యేక అతిథి ప్రొఫెసర్ కె. మధుకర్, విద్యార్థుల జీవితాల్లో క్రమశిక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ, అది శుభకరమైన మరియు సంతోషకరమైన జీవితానికి దారితీస్తుందని చెప్పారు.ముఖ్య వక్త ప్రొఫెసర్ శివరాజ్ గారు భారతీయ విద్యా వ్యవస్థ, భారతీయ శాస్త్ర పరిజ్ఞానం పురాతన కాలం నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధిని విశదీకరించారు. నూతన విద్యా విధానం (ఎన్ఈపి-2020) లక్ష్యాలు మరియు దిశలను వివరించి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య ఉన్న గాఢమైన సంబంధాన్ని అనేక ఉదాహరణలతో వివరించారు.ఈ కార్యక్రమం శ్రీ మచేందర్ గారి సమర్పణతో ముగిసింది. చివరిగా ఈ కార్యక్రమం డా. సతీష్ రాయికింది గారు కళ్యాణ మంత్రాన్ని ఉచ్చరించి సమాప్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని డా. రాజశేఖర్ గారు, పాలమూరు యూనివర్శిటీ జంతుశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, విజయవంతంగా ఆది నుండి అంతం వరకు సమన్వయం చేశారు..




## పాకిస్తాన్ వాళ్ల కోసం వెతుకుతుంటే.. బయటపడ్డ 400 మంది బంగ్లాదేశీయులు



పహల్గామ్ ఉగ్ర దాడి అనంతరం భారత ప్రభుత్వం పలు సంచలన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్తాన్ పౌరులను దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి.ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల హోమ్ శాఖలతో పాటు డీజీపీలకు.. అక్రమంగా భారత్ లో ఉంటున్న పాకిస్తాన్ పౌరులను గుర్తించి.. వెనక్కి పంపించాలని ఆదేశాలు అందాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు పాకిస్తానియులను గుర్తించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో గుజరాత్ రాష్ట్రంలో ఊహించిన పరిణామం ఎదురైంది. ఈ రోజు ఉదయం 3 గంటల నుంచి అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్, SOG, EOW, జోన్ 6, ప్రధాన కార్యాలయాల బృందాలతో కలిసి, అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించింది.పాకిస్తాన్ పౌరుల కోసం నిర్వహించిన ఈ ఆపరేషన్ సమయంలో, 400 మందికి పైగా అనుమానాస్పద వలసదారులు బయటపడ్డారు. వీరంతా.. రాష్ట్రంలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భారత పౌరులుగా కొనసాగేందుకు ప్రయత్నించారు. తాజా తనిఖీల్లో వారి బండారం బయటపడినట్లు అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ తెలిపారు. వారిలో అత్యధికంగా బంగ్లాదేశ్ పౌరులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే మిగిలిన వారి వద్ద ఎటువంటి డాక్యుమెంట్స్ లేకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇదిలా ఉంటే కేంద్ర నిర్ణయంతో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో పాకిస్తానీయుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

## BRS రజతోత్సవం ఎవరి కోసం... దేనికోసం.. ?

- BRS నాయకులు ఈ కింద ప్రశ్నలకు సమాధానం చెప్పండి



1. దళితున్ని ముఖ్యమంత్రి చేసినామని చెప్పేందుకా... ?2. దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టించినందుకా...?3. దళితులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా.. ?4. గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా.. ?5. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పేందుకా.. ?6. ముస్లీం లకు 12 శాతం రిజర్వేషన్లు ఇచ్చినందుకా... ?7. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చినందుకా... ?8. తెలంగాణ యువతకు కాకుండా తన కుటుంబంలో అందరికి కొలువులు ఇచ్చినామని చెప్పేందుకా... ?9. ప్రగతి భవన్‌కి ఎవరిని రానియకుండా ప్రజలను కలవకుండా పాలించినందుకా.?10. నేరేళ్ళ లో దళిత యువకులను చిత్ర హింసలు పెట్టినందుకా.. ?11. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకా...?12. తెలంగాణలో మహిళల మీద దాడులు జరుగుతుంటే మౌనంగా ఉన్నందుకా...?13.BRS నాయకుల వారసులు మహిళల మీద దాడులు చేస్తే కాపాడినందుకా...?14. ఇసుక దందా చేసి వేల కోట్లు కాజేసినందుకా...?15. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వనందుకా... ?16. సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులకు బిల్లులు ఎగ్గొట్టినందుకా...?17. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించనందుకా... ?18. DSC ద్వారా టీచర్ల కొలువులు ఇవ్వనందుకా...?19. ఇంటర్ విద్యార్థులు 20 మందిని పొట్టన పెట్టుకున్నందుకా...?20. పదవ తరగతి పరీక్ష పత్రాలు లీక్ చేయించినందుకా..?21. ప్రభుత్వ కొలువల ప్రశ్నా పత్రాలు లీక్ చేసినందుకా..?22. మిషన్ భగీరథ ద్వారా దోచుకున్నందుకా...?23. కాళేశ్వరం మేడిగడ్డ పేరిట లక్ష కోట్లు దోచుకున్నందుకా...?24. ధరణి పేరిట భూములు తమ అనుచరుల పేరు మీద పట్టాలు చేయించుకున్నందుకా...?25. కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణం చేసి వందల కోట్లు దోచుకున్నందుకా...?26. ఈ కార్ రేస్ ద్వారా కేటీఆర్ ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించినందుకా..?27. అధికారం అడ్డంపెట్టుకుని అందరి ఫోన్ లు ట్యాపింగ్ చేసినందుకా...?28. డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ మాఫియాను నడిపినందుకా...?29. ఎస్సీ కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించినందుకా...?30. దళిత ఉప ముఖ్యమంత్రి రాజయ్య ను బర్తరఫ్ చేసినందుకా...?31. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం మార్చాలని అన్నందుకా... ?32. ప్రభుత్వ ఉద్యోగులకు 15 వ తారీకు తరువాత జీతాలు ఇచ్చినందుకా...?33. మిషన్ కాకతీయ పేరిట కమీషన్ లు మింగినందుకా...?34. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ళు అధికారంలో ఉండి నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వనందుకా.. ?35. తెలంగాణ మలిదశ ఉద్యమకారులను నట్టేట ముంచినందుకా.. ?పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించామని గొప్పలు చెప్పుకోవడానికి మీ రజతోత్సవం.యావత్ తెలంగాణ సమాజం ఆలోచించాలి ఫామ్ హౌస్ లో ఉండి అసెంబ్లీ కి రాని ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్, ఆయన కొడుకు పిట్టల దొర కేటీఆర్, లిక్కర్ రాణి కవిత, అగ్గిపెట్టే దొరకని తుపాకీ రాముడు హరీష్ రావు మాటలు విని మీ సమయం వృధా చేసుకోకండి.

## అమ్మవారి బోనాల ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





**చౌదరి గూడ:** మండలం వీరన్నపేట్ గ్రామంలో గంగ పుత్రుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర, బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి గారు కోరడం జరిగింది. గంగపుత్ర సంఘం అధ్యక్షులు మొగులయ్య గారు విష్ణువర్ధన్ రెడ్డి గారిని, బిజెపి నాయకులు మచ్చ సుధాకర్ రావు గారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# కలహాలొద్దు.. కలిసి ముందుకు వెళ్దాం..

**● ఐక్యమత్యంగా నడిస్తేనే అందరికీ సమన్యాయం.. ● జీవోఏంఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్దాం.. ● ప్రతి ఒకరికి న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ సర్కార్ కృషి..**

ఫైవ్ మెన్ కమిటీ న్యాయ బద్ధంగా మత్స్యకారులందరికి న్యాయం చేస్తుందని విశ్వాసం..సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి..నీలం మధు ముదిరాజ్.. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి మత్స్యకార సంఘ నాయకులతో కలిసి వేం నరేందర్ రెడ్డి గారిని కలిసిన కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్..మత్స్యకారులు సభ్యత్వాల విషయంలో కలహాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు పోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలు బీసీ డి నుంచి బీసీ ఎ మరియు రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక పరమైన విషయాలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారిని శనివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ,వివిధ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి నీలం మధు కలిశారు.ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి గారు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూమత్స్యకారులకు సభ్యత్వ నమోదు లో పలు సామాజిక





వర్గాల మధ్య ఎదురవుతున్న ఇబ్బందులపై స్పందించారు.కలహాలు లేకుండా కలిసి ముందుకు సాగితేనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో మత్స్య సంపద పెరుగుదలకు లోటు లేదని ప్రతిఒక్కరు భేషజాలకు పోకుండా సమస్యను పరిష్కరించుకుందామన్నారు.జీవో ఏం ఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్తే సమస్య పరిష్కారానికి మార్గం సులువుతుందని అభిప్రాయపడ్డారు.సామాజిక వర్గాల మధ్య చిన్న చిన్న బేధాభిప్రాయాలతోనే సమస్య ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారుల సభ్యత్వంలో ఎదురవుతున్న ఇబ్బందుల వలన హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఫైవ్ మెన్ కమిటీ ముందు ప్రతి ఒక్కరు బేధాభిప్రాయాలు లేకుండా తమ వాదనను వినిపించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులందరికీ న్యాయం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. త్వరలో మత్స్యకార సామాజిక వర్గాలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మన దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. మేము ముందుండి మన సమస్యల పరిష్కారానికి చొరవ



తీసుకుంటామని నాయకులు ప్రకటించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగుతేనే రాజకీయ,ఆర్థిక అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సంయమనం పాటించి మన అందరి హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఉప్పరి నారాయణ, చొప్పరి శంకర్, డిఎల్ పాండు, నీలకంఠం, ప్రభాకర్, గుండ్లపల్లి శ్రీనివాస్, బలరామ్, రమేష్, మద్దెల సంతోష్,గొడుగు శ్రీను,సురేందర్,లక్ష్మణ్,యాదగిరి, శివ, సుంకరబోయిన మహేష్, సతీష్, అశోక్, మాణిక్యరావ్, నారబోయిన శ్రీనివాస్, రాములు, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదాల పరిష్కారానికే భూభారతి

**● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ● కొత్తూరులో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ● ముఖ్యఅతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● కొత్తూరులో ఎమ్మెల్యే శంకర్, జిల్లా కలెక్టర్ తదితరులకు ఘన స్వాగతం**

**షాద్ నగర్ :** రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డిలు అన్నారు. భూ వివాదాల సమస్యలపరిష్కారానికి భూభారతిచట్టం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో శనివారం భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఆర్డీవో ఎన్ఆర్ సరిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి కలెక్టర్ సి.నారాయణరెడ్డితోపాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ హాజరైనారు. ఈసందర్భంగా రైతులనుద్దేశిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రస్తుతం వివరిస్తున్నారు. నూతన చట్టం భూభారతి గురించి క్లుప్తంగా వివరించారు. చట్టం అందులోని అంశాలపై వివరించారు. ప్రజలకు ఎలాంటి భూవివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజ మాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ ఆర్ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి చట్టం అమలుచేస్తున్నట్లు తెలిపారు.భూభారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబం ధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దులవంటి సమగ్రమైన వివరాలతో తీసుకురాబోతుందని పేర్కొన్నారు. భూముల రికార్డుల్లో ఏదైనా





తప్పులు జరిగి ఉంటే ఈచట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పించబడిందన్నారు. భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కుముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారుచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుందన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈచట్టంద్వారా వేగవంతం కావడంతోపాటు, వారసత్వ భూముల మ్యూటేషన్ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం, నిబద్ధతతో పని వేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూసమస్యల వరి ష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటిస్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతోపాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టంద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతువేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి,



ఈచట్టంపై అవగాహన కార్య క్రమాలు చేపడతామని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సదస్సులో రైతులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తిచేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, వీరముని దేవేందర్, రఘునాయక్, అంబటి ప్రభాకర్, ఎల్లారం శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి 100 బస్సుల్లో 5000 మంది సభకు హాజరు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నుండి ఆదివారం సాయంత్రం 4:00 గంటలకి బిఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్ లోని ఎలుకతుర్తి క్రాస్ రోడ్ జరిగే సభకు శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి 100 బస్సుల్లో, 200 కార్లలో సుమారు 5 వేలకు పైగా ప్రజలు హాజరవుతున్నట్లు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్, హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎర్రవెల్లి సతీష్ రావు, మల్లారెడ్డి, రామకృష్ణ, పి శ్రీకాంత్ ముదిరాజ్, బిఎస్ఎన్ఎల్ కిరణ్ యాదవ్, గోపు శ్రీనివాస్, రోజా, అల్లావుద్దీన్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, నక్క శ్రీనివాస్, కలీం, సంజీవరెడ్డి, సుబ్బరాజు, తదితరులు కలిసి నియోజకవర్గము నుండి సుమారు 5000 మంది 100 బస్సులు 200 వెహికల్స్ లో వెళ్లడానికి భారీగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఉద్యమకారులు సీనియర్ నాయకులు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు కూడా వచ్చి 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు రావలసిందిగా వారు కోరారు.

## ఆదివారం జరిగే ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రావాలి...

**- కుకట్ పల్లి బిఆర్యస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీ ఆర్ ఎస్ రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలని బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రావాల న్నారు. రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ రజతోత్సవ సభ కు కూకట్పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు బస్తీల నుంచి బస్సులు కార్ల లో వేలాదిగా తరలిరావాలని సతీష్ అరోరా పిలుపునిచ్చారు.

# టిఆర్ఎస్ రజత్సవ సభకు తరలిరండి

**● తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మూడవత్ రాంబల్ నాయక్**

నేను సైతం నేను సైతం కేసీఆర్ గులాబీ సైన్యంలో సైనికుడిగా ఒక్కొక్క అడుగులో అడుగులు వేస్తూ కేసీఆర్ పిలుపును అందుకొని పార్టీ రజోత్సవ సభను విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ మాజీ కమిషన్ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ గిరిజన నేత రాంబల్ నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో పోరాటాలు, ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తూ అంచలంచెలుగా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ప్రయాణించి కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఓచుడో అనే నినాదంతోటి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం, కేసీఆర్ నాయకత్వంలో ఈ తెలంగాణరాష్ట్రంలో ప్రజలకు ధైర్యాన్ని నింపి వారి కష్టాలను వారి కన్నీళ్లను తుడిచిన మహా నాయకుడు కేసీఆర్ గారు, దేశంలో ఎక్కడ లేని విధంగా కరువుతో తాండవిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని రైతులకు నీళ్లు లేక వ్యవసాయం ఎండిపోయి ఏడు గంటలు కరెంటు రాక రాత్రుల్లో బోర్ల బావుల దగ్గర పండుకొని పాముకాట్లకు చనిపోయిన ఎందరో రైతులకు వారి ఆత్మఘోష విన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంబడే రైతులకు 24 గంటల ఉచిత కరెంటును కృష్ణా గోదావరిలా నీళ్లను సముద్రపు పాలు కానీయకుండా కాళేశ్వరం తో పాలమూరు ఎత్తిపోతల పథకాలతో లక్షలాది ఎకరాల బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చిన కేసీఆర్ గారి పాలన త్రాగడానికి గుక్కెడు నీళ్లు లేక ఐదు ఆరు కిలోమీటర్లకు దూరంలో బావుల నుండి బిందె మీద బిందె నీళ్లను ఎత్తుకొని తీసుకువచ్చే గిరిజన లంబాడి మహిళల గోసాలను చూసిన కేసీఆర్ గారు మిషన్ భగీరథ పేరు మీద వారి ఇంటి ఆకిట్లోకి నల్లాలను తీసుకువచ్చిన మహా నాయకుడు కేసీఆర్ వ్యవసాయానికి గిట్టుబాటు ధర లేక వ్యవసాయం చేసుకోవడానికి రైతుల బ్యాంకులు అప్పులు ఇవ్వక సావుకారుల దగ్గర పది రూపాయల మిత్తితో అప్పు తీసుకుని రైతు అప్పు తీర్చలేక గోసపడుతుంటే వారి కోసం అర్థం చేసుకున్నా రైతు బాంధవుడు కేసీఆర్ గారు ఎకరానికి పదివేల రూపాయలతో ప్రతి సంవత్సరము రైతు బంధువులు ఇచ్చి వారికి ఆత్మబంధువు అయినాడు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా పెత్తనం తెలంగాణ ప్రజల పైన పడి వారిని దోచుకు తింటే నీళ్లు నిధులు నియామకాలు లేక పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల లంబాడీలు మా తండాలో మా రాజ్యం కావాలి మేమెంత మంది ఓ మాకంత వాట కావాలి మా గ్రామపంచాయతీలను గ్రామాల నుండి వేరు చేయాలని చెప్పి పోరాటం చేస్తే మా తండాలో మా రాజ్యం గిరిజన తండాలను గ్రామపంచాయతీలు గుర్తించిన మహా నాయకుడు కేసీఆర్ గారు అమ్మాయి పుడితే కట్నం ఇవ్వాల్సి ఉంటుంది అందుకోసమే అమ్మాయి పుడితే చంపేయాలని అమ్మేయాలను అనే స్థాయి లంబాడీలకు భరోసనిస్తూ అమ్మాయిలను చంపకూడదు నేను ఉన్నాను ఒక మేనమామగా వారి పెళ్లికి నేను పెళ్లిళ్లు చేస్తాను అని భరోసా కల్పిస్తూ కళ్యాణ లక్ష్మితో ముందుకు వచ్చి వేలాదిమంది గిరిజన అమ్మాయిలను పెళ్లి చేసిన ఒక మేనమామగా కేసీఆర్ కురుస్తున్నారు. 200 పెన్షన్తో ఏమి రాక కనీసం బీడీ కట్ట తెచ్చుకుని స్థితిలో లేని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు భర్తలు లేని ఆడపిల్లలకు బీడీలు చుట్టే మహిళలకు ఒంటరి మహిళలకు నేనున్నాను అంటూ 200 రూపాయల పెన్షన్ను రెండు వేల రూపాయలకు పెంచిన మహా నాయకుడు వారి పెద్ద కొడుకుగా వారికి భరోసానిచ్చి ?4,000 ఇచ్చిన వృద్ధుల పెద్ద కొడుకు కేసీఆర్ గారు ఇలా ఎన్ని చెప్పినా తక్కువని అందుకే మళ్లీ రావాలి కారు మా సారు మళ్ళీ రావాలి సర్కారు కేసీఆర్ సర్కారు అందుకే రేపు జరగబోయే 25వ రథోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్న మీ అందరికీ ఉద్యమ ఉద్యమ కారుని వందనాలు,తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో ప్రవేశిస్తూ రజథోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ అధినేత కెసిఆర్ గారికి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి, హరీష్ రావు గారికి, కవితక్క గారికి, మరియు సభ్యులుగా పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ నేడు 25వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా కెసిఆర్ తో పాటు మేము సైతం ఈ ఉద్యమంలో పాలుపంచుకున్నందుకు ఎంతో గర్వపడుతున్నాం, 2001 నుండి (టిఆర్ఎస్)బి అర్ ఎస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులకు కార్యకర్తలకు గులాబీ సైనికులకు పేరుపేరునా టిఆర్ఎస్ పార్టీ 25వ రజోత్సవం సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



## మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



జమ్మూ కాశ్మీర్ పెహల్గాం ఉగ్రవాద దాడి కీ నిరసనగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు బీరంగడం కమాన్ వద్ద మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్న బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు మరియు హిందూ ఐక్యవేదిక సభ్యులు ,హిందూ బంధువులు తో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ లో పాల్గొనడం జరిగింది!!

## అనపర్తి మండలంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ

### - పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశం - సక్రమ పాలన దిశగా పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రజా ప్రతినిధి అంటే ఏదో ప్రారంభోత్సవం చేశాం,ఏదో పరామర్శించాం, ఏదో ప్రజలకు ఓ సారి ముఖం చూపించామంటే సరిపోదు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు,సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా ఎక్కడైనా లోపాలున్నాయా? ప్రజలకు సరైన సేవలందిస్తున్నారా? ఆఫీస్ లో ఖాళీగా కూర్చొని బాతాఖానీ కొడుతున్నారా?అనే దానిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.అప్పుడే ప్రజలకు సరైన పాలన అందుతుంది.కొన్ని కార్యాలయాల్లో అనేక మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వెళ్లి అనేక సందర్భాల్లో ఇబ్బందులు పడుతుంటారు, కొన్నేళ్ళుగా పడుతున్నారు.ఆఫీస్ వేళ్ళలో పని చేయకుండా ఖాళీ లేదని రేపు,మాపు అంటూ ప్రజలను తిప్పుతున్న సచివాలయ సిబ్బందికి తానేమిటో ఆకస్మిక తనిఖీతో సుతిమెత్తగా ఎమ్మెల్యే నల్లమిల్లి రుచి చూపించారు.ఇదిగో అదే సమయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజలకు అండగా నేనున్నాను అంటూ పాలన పై దృష్టి పెట్టారు.ఉరుకులు, పరుగులు పెట్టించారు. తమ రాజకీయ అనుభవాన్ని రంగరించి అధికారులను,సిబ్బందిని సక్రమ పాలన దిశగా పరుగులు పెట్టిస్తున్నారు ప్రజా సేవే ధ్యేయంగా ఎమ్మెల్యే నల్లమిల్లి ముందుకు దూసుకు వెళ్తున్నారు.ఒకపక్క ప్రతిపక్ష విమర్శలు ఎదుర్కొంటూ ధీటుగా సమాధానం చెబుతూనే ఎమ్మెల్యేగా తన విధులను నిర్వర్తించడం జరుగుతుంది.దీనిలో భాగంగా శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి "అనపర్తి"మండలంలో పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనపర్తి గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్ విషయంలో శ్రద్ధ తీసుకోవాల్సి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. గత శనివారం గ్రామంలోనే ఐదు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఎంపీడీవో తో సమావేశం నిర్వహించి పని విభజన చేయడం జరిగింది.అనపర్తి పంచాయతీ ఆఫీసులో సత్యనారాయణ అనే వచ్చే విధులకు హాజరు కాకుండా అటెండెన్స్ రిజిస్టర్ల తర్వాత రోజు సంతకం ముందు రోజే చేసి ఉండటం, అనపర్తి మండలం పొలమూరు సచివాలయం -2 లో సిబ్బంది హాజరు కాకపోవడంతో పాటు మూడు రోజులుగా ఏ ఒక్కరు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేయకపోవడం ఆకస్మిక తనిఖీలు ఎమ్మెల్యే నల్లమిల్లి గుర్తించారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఒకరోజు పారిశుద్ధ్య పనులు చేయడం మూడు రోజులు పని చేయకపోవడం మరికొన్నిసార్లు రోజు విడిచి రోజు చేయడం ఎమ్మెల్యే నల్లమిల్లి గుర్తించి ప్రతిరోజు పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, పంచాయతీ ఈవోలను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ అనేది నిరంతర ప్రక్రియ అని నియోజకవర్గంలో సచివాలయాలు, ఆసుపత్రులు, పంచాయితీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. ప్రజల అవసరాలు తీర్చేలా ఉద్యోగులతో పని చేయించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే అన్నారు.అంతేకాకుండా ప్రజా ధనాన్ని జీతాలుగా తీసుకుంటున్న ఉద్యోగులు అంతే బాధ్యతగా ప్రజల కోసం పనిచేయవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశించారు.



## వావిలాలలలో అక్రమ మట్టి దందా.. పట్టించుకోని అధికారులు

**● అక్రమ మట్టి రవాణాను అడ్డుకునేది ఎవరు ● అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోని వైనం.. ● ఎన్నో రోజులుగా కొనసాగుతున్న మట్టి దందా.. ● 189సర్వేనెంబర్ టీజీఐఐసీకి కేటాయించింది... ● పట్టపగలు ట్రాక్టర్లతో...రాత్రి వేళల్లో టిప్పర్లతో ● ప్రభుత్వ స్థలంలో అర్ధరాత్రి వేళలో అడ్డు అదుపు లేకుండా పోయింది..**





**జిన్నారం :** జిన్నారం మండలం వావిలాల గ్రామంలోని 189, ప్రభుత్వ భూములలో అక్రమంగా అర్ధరాత్రి వేళలో అక్రమార్కులు ఈ స్థలం నాదంటూ ప్రభుత్వ భూమిలో ఇష్టానుసారంగా కొన్ని వందల ట్రిప్పులు మట్టిని పరిశ్రమలకు బయటి వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. రాత్రి వేళలో టిప్పర్లతో, పట్టపగలు ట్రాక్టర్లతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. పారిశ్రామిక వాడలు దగ్గర ఉండడంతో మట్టికి భారీగా డిమాండ్ పెరిగిపోయింది. రాత్రి వేళలో సాగుతున్న దందా కి కట్టడి పటిష్టమైన చర్యలు లేవు, అధికారుల ప్రజాప్రతినిధుల అన్నదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు, ప్రభుత్వ స్థలాలను మావాంటూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు, అక్రమార్కులు ఇక్కడే కాకుండా జిన్నారం మండలంలోని ప్రభుత్వ స్థలాలలో రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా మట్టి దందా ఓ రోల్ మోడల్ గా మారిపోయింది. దీనికి అధికారుల సైతం చర్యలు చూపించకపోవడం గమనార్హం, రాళ్లకతో శివారులోని 286 సర్వే నెంబర్ గల అసైన్డ్ భూములో నుండి గత కొన్నేళ్లుగా సాగుతున్న ఎంతమంది అధికారులకు సమాచారం అందించిన తూతూమంత్రమైన చర్యలు చేపట్టారు. అది ఇప్పటికీ తెలుగులో నుండి టీఎస్ఐసి పార్క్ లోకి కొన్ని వేల ట్రిప్పుల శివనగర్ చెరువులో నుంచి ప్రభుత్వ స్థలాలలో నుంచి జోరుగా కొనసాగుతుంది అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. ఇకనైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుని చొరవ చూపాలని స్థానికులు వాపోతున్నారు.

## జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కొత్తపల్లి 2004 -05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తెలుగు వెలుగు 26 ఏప్రిల్ 2025:** చదివే సమాజంలో గౌరవం మరియు ఉద్యోగం ఉపాధితో పాటు సమాజంలో గొప్ప మార్పు తీసుకొస్తుందని రంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ సీఈవో మరియు తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ మొండి వాగు చెన్నయ్య అన్నారు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కొత్తపల్లి 2004 ఐదు పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసుకుని 20 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. నాటి విద్యార్థులే నేటి ఉద్యోగస్తులుగా వ్యాపారస్తులుగా ఎదగడానికి ఏకైక ఆయుధం విద్యనేనని అన్నారు మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మనకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన ఉపాధ్యాయులను జీవితంలో ఎప్పుడు మర్చిపోరాదని అలాంటి విద్యాలయానికి గ్రామానికి ఎప్పుడు రుణస్తులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 32 మంది పూర్వ విద్యార్థులు నేడు గ్రామీణ ప్రాంతాల్లో కానీ మన కొత్తపల్లి పాఠశాలలో కూడా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల సంఖ్య రోజుకు తగ్గుతుందని దీనికై మీ వంతుగా మన గ్రామంలో ఉన్న బడి ఈడు గలిగిన పిల్లల్ని మనబడి లోనే చేర్పించాలని అన్నారు. దీని ద్వారా మేము కష్టపడి మన గ్రామంలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి పాఠశాలగా మార్చామన్నారు. మన పాఠశాలకు 70 సంవత్సరాల చరిత్ర ఉన్నదని దాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 1998 నుండి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అప్గ్రేడ్ చేయడానికి ఆనాటి ప్రధానోపాధ్యాయులుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక కార్యకర్త అయిన పాప గారి ఆశీర్వాదం పిల్లలందరూ బడిలో ఉండడానికి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని తిరిగి పిల్లలందరినీ బడికి తీసుకొచ్చేవారన్నారు బాల్య వివాహాల పైన బాల కార్మికులు లేనటువంటి సమాజాన్ని నిర్మించడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ప్రధానోపాధ్యాయురాలు ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది బ్రహ్మచారి, వెంకట్రావు, శ్రీనివాసరావు, ముకుందరావు, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, శివకుమార్, నీలకంఠం, వనిత మరియు ఆనాటి అటెండర్ అయినా ఫక్రుద్దీన్ గార్లను ఘనంగా పూర్వ విద్యార్థులు ఆహ్వానించి సన్మానించి పూర్వపు రోజులను గుర్తు చేసుకుంటూ పాఠశాలకు వెళ్లి తమ తమ తరగతి గదులను పరిశీలించి గుర్తుకు తెచ్చుకున్నారు. తర్వాత ఆనాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మాకు విద్యను అందించి ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన మా పాఠశాలను మరింతగా అభివృద్ధి పొందడానికి సహకారం అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కుమ్మరి యాదయ్య,ఊరడి రాజు , తోల్కట్ట శ్రీనివాస్ , ఒగ్గు నర్సాల్ , రాజేందర్ గౌడ్ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## వరంగల్లోని ఎల్కతుర్తిలో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి...

**● బిఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వరంగల్లోని ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆల్విన్ కాలనీలో జరిగిన ఓ సమావేశంలో సతీష్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్‌ను చూడాలని, ఆయన మాట వినాలను ఆదివారం వరంగల్లో జరిగే సభలో కెసిఆర్ ని చూడాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే కాం గ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నుంచి రజతోత్సవ సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు.

## డీజీపీ కార్యాలయంలో డీజీపీ తో భేటీ అయిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**జిన్నారం :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రం లో శివాలయం ధ్వంసం సందర్భం లో పోలీసులు సకాలం లో స్పందించలేదు మధ్యాహ్నం ఘటన జరిగితే రాత్రి వరకు మీ పోలుసులు స్పందించలేదు.. కేవలం హిందువుల మీద 4 %ఖీ×=% లు పెట్టారు నాలుగు పేర్లు రాసి %శీష్ట్రవతీం% అని రాసి బీజేపీ,హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సా పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలు కు పోయారు..ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు %జజ% కెమెరాలు బాగున్నాయి కమాండ్ కంట్రోల్ ఉంది అన్న పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు జిన్నారం మదర్సలో ఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ %ఛ్రా% చెప్పగలరా ? మదర్సలో ఉన్న 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు ? శివుని విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు జిన్నారం రామాలయం జాగా లో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్ గారు.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి శివనగర్,సదాశివ పేటలో మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇంటెలిజెన్స్ ఎందుకు వైఫల్యం అయింది.. అక్కడ ఏం జరిగిందని గుమి కూడిన అందరినీ రిమాండ్ చేస్తున్నారు రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలో ఉన్న పిల్లలది ఏ రాష్ట్రం వాళ్ళు,ఏ దేశం వాళ్ళు,,డీజీపీ చూడాలి అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది

## ఉగ్రవాద దాడిని దేశ ప్రజలంతా ఐక్యంగా కలిసి ఎదుర్కోవాలి: కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాశ్మీర్ లోని పహల్గములో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వినాయక పార్క్ వివేకానంద నగర్ కాలనీ నుండి వివేకానంద విగ్రహం వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు స్థానిక నాయకులు ప్రజలతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అది కేవలం ఉత్తర భారతంలో జరిగిన సంఘటన కాదని అది ప్రతి భారతీయుడి గుండెను చీల్చిన దారుణమని మన దేశంలో మతపరమైన శాంతిని, మానవతా విలువలను తుడిచిపెట్టాలని కోరే ఈ ఉగ్రశక్తులు, అమాయక ప్రజలె లక్ష్యంగా దాడి చేసి అల్లరిలు సృష్టించె కుట్రతో పనిచేస్తున్నాయనీ తీవ్రంగా ఖండించారు.పహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి కేవలం సానుభూతి చూపడం సరిపోదనీ మనం జవాబు దారులుగా మారాలనీ ఉగ్రవాదానికి మన సమాధానం ఐక్యతనీ మతభేదాలు లేకుండా మనం ఒక భారతీయులమని నిలబడ్డప్పుడు దేశ శత్రువులకు మన బలం అర్థం అవుతుందనీ అన్నారు. మన కొవ్వొత్తులు కేవలం వెలుగులు కాదు అవి భయాన్ని దహించే అగ్ని కావాలనీ అన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మన ఘన నివాళులు అర్పిస్తూ వారి త్యాగాన్నిగుర్తు పెట్టుకుంటూ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలనే సంకల్పంతో మనం ముందుకు సాగుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, రౌతు మోహన్ రావు, బి. కరుణాకర్ రావు, కె.వి. రావు, శ్రీధర్ రావు, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, మాధవరం రఘు, పల్లపు బాబు, కొండల్ రావు, తీగల కృష్ణారావు, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, జి అనిల్ కుమార్, విద్యాసాగర్, యశ్వంత్, మాధవి రెడ్డి, రాధా, లక్ష్మీకాంతమ్మ, శైలజ, అవనిక, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
27 ఏప్రిల్ 2025



# బొలెరో బస్సు ఢీ 20 మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం



**రామాపురంఏప్రిల్ 26:-** చిత్తూరు కర్నూలు జాతీయ రహదారి 40 నెంబర్లు కడప-రాయచోటి ప్రధాన రహదారిలో బండపల్లె టోల్గేట్ సమీపంలో శనివారం ఉదయం బొలెరో వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో దాదాపు 20 మంది వరకు గాయపడ్డారు వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలియ వచ్చింది వివరాలు ఇలా ఉన్నాయి వంగిమల్ల నుండి రాయచోటికి పోతున్న ఆర్టీసీ బస్సు బండపల్లి సమీపంలో ఉన్న టోల్గేట్ సమీపంలో పప్పులు లోడుతో ఉన్న బొలెరోవాహనాన్ని బలంగా బస్సు ఢీకొన్న సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు 20 మంది వరకు గాయపడ్డారు వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు బస్సు ముందు భాగం. పూర్తిగా దెబ్బ తిన్నది బొలెరో వాహనం ఫల్టీలు కొట్టడంతో దెబ్బతిన్నది విషయం తెలుసుకున్న రామాపురం ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న వాహనాలను ప్రక్కకు జరిపి రహదారికి అంతరాయం లేకుండా చూశారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామవరం పోలీసులు తెలిపారు ఈరోజు ్స్టా రౌండ్ చేజ పార్టీలు, నాయకు సంఖ్యలో న్యాయం రిజర్వేషన్లుసమావేశం ఎన్.రవిశం చంద్రమౌ" ప్రతాపరెడ్డి అత్మాభిము వంతులై సాధ్యమ..

# చోరీ కేసులో 6 మంది అరెస్టు

● 20 తులాల బంగారం, 248 గ్రాముల వెండి స్వాధీనం



**పులివెందుల అర్బన్ ఏప్రిల్ 26:-** జిల్లావ్యాప్తంగా చోరీలు చేస్తున్న 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 20 తులాల బంగారం 248 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నామని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ తెలిపారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఉలిమెల్ల రింగ్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగతనాల కేసులో ముద్దాయిలుగా ఉన్న ఆరుగురు రెండు మోటార్ సైకిల్ వెళుతుండగా అర్బన్ సీఐ చాంద్ భాషా సిబ్బందితో కలిసి వారిని అరెస్టు చేశారన్నారు. జిల్లాలో 12 కేసులలో ముద్దాయిలుగా ఉన్న వల్లెపు నవీన్, కత్తులూరు గణేష్ , మంజుల గంగాధర్, కొమ్మెర రాజశేఖర్ , వల్లెపు గంగాధర్, వల్లెపు వెంకటచంద్ర, మహేష్ అరెస్ట్ చేశారు. వీరు పులివెందుల , ఎర్రగుంట్ల, కలమల్ల బద్వేలు ప్రాంతాలలో తాళాలు వేసిన ఇళ్లను అనువుగా చూసుకొని దొంగతనాలకు పాల్పడం జరిగిందని తెలిపారు. బంగారు, వెండి ఆభరణము లతో పాటు రెండు మోటార్ సైకిల్ , ఒక టీవీని రికవరీ చేయడం జరిగినదని తెలిపారు. దొంగలను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, నూర్ భాషా, రామ్ రమేష్, ఎల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందన్నారు. వీరికి త్వరలో రివార్డ్ మనీని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి

● గొంతు పై రక్తపు గాయాలు ఉండడంతో పలు అనుమానాలు



**పులివెందుల టౌన్ ఏప్రిల్ 26:-** స్థానిక నారాయణ పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భాస్కర్ రెడ్డి మృతి చెందారు.గొంతు మీద రక్త గాయాలు ఉండడంతో హత్య, ఆత్మహత్యా అన్న అనుమానాలు రేగెత్తుతున్నాయి. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై నారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. భాస్కర్ రెడ్డి గతంలో ఎస్బిఐ బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పనిచేసారు. గత రెండు సంవత్సరాల నుంచి భార్యాభర్తల మధ్య విభేదాలు ఏర్పడి ప్రస్తుతం భాస్కర్ రెడ్డి ఒంటరిగా ఉంటున్నారు. పోలీసులు ఈ కేసును సుమోటోగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల మెడికల్ కళాశాల తరలించడం జరిగింది

# పాకిస్తానీయుల కోసం జారీ చేసిన సార్క్ వీసాల రద్దుకు తక్షణ చర్యలు

● జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప ఏప్రిల్ 26 :-** భారత ప్రభుత్వ హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు.. 27వ తేదీ నుండి భారతదేశంలో పాకిస్తానీయుల కోసం జారీ చేసిన సార్క్ వీసాలను రద్దు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.24.04.2025 తేదీన భారత హోమ్ మంత్రిత్వ శాఖ కార్యాలయ మెమోరాండం సూచనలు మేరకు మరియు ఫారినర్స్ యాక్ట్, 1946లోని సెక్షన్ 3(1) లోని అధికారాలను ఖచ్చితంగా అమలు చేస్తూ.. పాకిస్థానీ పౌరులకు తక్షణమే వీసా సేవలను రద్దు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన మెడికల్ వీసాలు, దీర్ఘకాలిక వీసాలు, దౌత్య , అధికారిక వీసాలు మి నహా.. ప్రస్తుతం ఉన్న అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 27 ఏప్రిల్ 2025 నుండి తక్షణమే రద్దు చేయబడతాయన్నారు. అలాగే.. మెడికల్ వీసాలు ఏప్రిల్ 29, 2025 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, అందుకు సంబంధించి తిరిగి కొత్త వీసాలు కూడా జారీ చేయబడవని తెలిపారు. అలాగే.. ఈ ఆర్డర్ ప్రకారం భారత ప్రభుత్వం పాకిస్థానీ పౌరులకు జారీ చేయబడిన దీర్ఘకాలిక వీసాలు దౌత్య , అధికారిక వీసాలకు వర్తించదని తెలిపారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన వీసాల స్థితిని సూచించే వివరణాత్మక పట్టిక అనుబంధంలో ఇవ్వబ డిందన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఇమ్మిగ్రేషన్ బ్యూరో వెబ్సైట్ ద్వారా ఈ ఆర్డరును విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. భారత ప్రభుత్వ ఆర్డర్ కు అనుగుణంగా జిల్లాలోని సంబందిత అధికారులు తగిన అవసరమైన చర్యలను తీసుకోవాలని జేసీ తెలిపారు.

# వైసిపి ప్రభుత్వంలో దోపిడి, నాయకుల జల్సాలతోనే రాష్ట్రం అధోగతి

● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్బాషా

**రాయచోటి ఏప్రిల్ 26:-** వైసిపి ప్రభుత్వంలో దోపిడి,నాయకుల జల్సాల తోనే రాష్ట్రం అధోగతి పాలయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్బాషా అన్నారు కూటమి సర్కార్ తోనే రాష్ట్ర అభివృద్ధి అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నిరుద్యోగుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని తెలిపారు చంద్రబాబు నాయుడు పుట్టినరోజున డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి 16,347 పోస్టులను అర్తి చేసేందుకు సిద్ధమైన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు పెన్షన్ల విషయంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వని విధంగా వృద్ధులకు 4000 రూపాయలు





వికలాంగులకు 6000 రూపాయలు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పదివేల నుండి 15వేల వరకు పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తెలిపారు పరిశ్రమలు గత ప్రభుత్వంలో ఏపీకు రావాలంటే భయపడేవారని ఇప్పుడు వారే స్వచ్ఛందంగా వచ్చి ఎం ఓ యు చేసుకుంటున్నారని తెలిపారు పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు నాయుడు పైన ఉన్న నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు వైసిపి నాయకులు ఆలోచించుకుని మాట్లాడాలని తెలిపారు ఈరోజు రాష్ట్రంలో క్రైమ్ ఎక్కడ కూడా తెలుగుదేశం పార్టీ నాయకులూ చేయడం లేదని తెలిపారు చేస్తున్నది చేయిస్తున్నదికూడా వైసిపి నాయకులు అని చెప్పారు ఎస్ సి వర్గీకరణ జరగడం ఆ తర్వాత వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో ఎస్సీ కులాల వారికి ఎంతో మేలు జరిగిందని తెలిపారు అదేవిధంగా ఎవరైతే క్రీడలలో జాతీయ అంతర్జాతీయ విభాగాలలో రాణిం చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్రీ పర్సెంట్ రిజర్వేషన్ కల్పించడం ఒక్క చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయుడు అమీర్ వెంకటరమణ హైదర్ రోఫా ఠాగూర్ పాల్గొన్నారు

# మహా సేవకులకు సేవా పురస్కారాలు

● విద్యతోనే సమాజ మార్పు
● అనంత ఆది దంపతులు విన్సెంట్ ఫెర్రర్ అన్నీఫెర్రర్వార్డు
● సేవ అవార్డుల ప్రధానోత్సవం

**ఉరవకొండ ఏప్రిల్ 26:-** మహనీయుల జయంతోత్సవాలను పురస్కరించుకొని మహాసేవకులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం అట్టహాసంగా అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది.ఉరవకొండ పట్టణంలోని పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహనీయుల జయంతోత్సవాల సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సేవా అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ సభకు అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఉరవకొండ ఎస్ ఐ జనార్దన్ నాయుడు



విడపనకల్ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గంగాధర్ పాల్గొని పురస్కారాలు అందజేశారు. ఉరవకొండ పట్టణానికి చెందిన మహాత్మా విద్యాసంస్థల అధినేత షాషావలి ,గుంతకల్ పట్టణానికి చెందిన పోలేరమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, కౌకుంట్ల కు చెందిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చకరి రవి విడపనకల్ కు చెందిన శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఆనంద్ కుమార్ వజ్రకరూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత ఆనంద్ రెడ్డి ఉరవకొండ పెన్షనర్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిష్టప్ప డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డుల అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని భావించిన జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్,విన్స్ %శీ%ట్ ఫెర్రర్ లు అక్షరాలను ఆయుధంగా చేసుకొని అణగారిన బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజల జీవితాల్లో అఖండ జ్యోతులు వెలిగించి చైతన్యం పరుచుటకు వారు చేసిన అహర్నిశలు కృషి అవి ఇప్పటి వారికి ఫలాలుగా ఉపయోగపడుతున్నాయన్నారు. మహనీయుల సిద్ధాంతాలను సేవలను విస్మరించరాద న్నారు. మానవసేవే మాధవసేవ అన్నారు. సేవా తత్పరులను జన విజ్ఞాన ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ అభినందనలతో ముంచెత్తారు. అవార్డుల ఫంక్షన్ ప్రతి ఏటా జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తుందన్నారు. సేవకులను ఉత్తేజపరచడం, సన్మానించటం జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం అని డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.

# ఐదు సంవత్సరాలు పూర్తి అయిన వారిని ప్రభుత్వ బడిలో చేర్పించాలి

● 2మే నుంచి కిశోర వికాశం ● వడదెబ్బకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలి
● అంగన్వాడి వేళలు సక్రమంగా అమలు పరచాలి

**ఉరవకొండ ఏప్రిల్ 26 :-** ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి. అంగన్వాడి వేళలు సక్రమంగా అమలుపరిచి పిల్లలు వడదెబ్బకు గురికాకుండా తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని అంగన్వాడీలను ఆదేశించారు. వేల పాలలు కచ్చితంగా పాటించి ప్రీస్కూల్ సక్రమంగా నిర్వహించాలి. లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ అధికారి హెచ్చరించారు. ఉరవకొండ ప్రాజెక్ట్ పాల్తూరు సెక్టార్ మీటింగ్ శనివారం ఉండ బండ అంగన్వాడీ కేంద్రం జరిగినది. మీటింగ్ లో అంగన్వాడీ కేంద్రనిర్వాహకులకు సమయ



పాలన గురించి తెలిపారు. టైం ప్రకారం పిల్లలని కేంద్రం లో ఉంచాలని పేర్కొన్నారు. విధిగా వేళలు పాటించాలని సూచించారు. వడ దెబ్బ సోకకుండా తగుజాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సాక్ష్యం అంగన్వాడీలు హబ్ అంగన్వాడి, కిషోర్ వికాసం, పథకం గురించి విశదీకరించారు కిషోర్ వికాసం మే 2 తేదీ నుండి జరిగే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలి. ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలందరినీ గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలి. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చల్లటి నీటి కోసం ఒక కుండ లో త్రాగునీరును ఉంచాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధికారులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేధోసంపత్తి హక్కులపై ముగిసిన జాతీయస్థాయి కార్యశాల

**పాలకొల్లు ఏప్రిల్ 26:-**స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ అటానమస్ కళాశాల లో 26-4- 2025 న ప్రపంచ మేధో సంపత్తి హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రసాయన శాస్త్ర విభాగం మరియు ఐ క్యు ఏసి-ఇన్నిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ విభాగాల ఆధ్వర్యంలో మేథోసంపత్తి హక్కులపై జాతీయస్థాయి కార్యశాల నిర్వహించబడింది.జ్యోతి ప్రజ్వలన అనంతరం సభా కార్యక్రమం ప్రారంభమైనది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి ప్రారంభ ఉపన్యాసంలో మేధోసంపత్తి హక్కులపై ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరం పాల్గొన్న ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఇస్తుందని తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన డాక్టర్ రాజు గుర్రపు, సైంటిస్ట్, ఐ ఐ సి టి, హైదరాబాద్ వారు మేధో సంపత్తి హక్కులతో పరిశోధనలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని, పూర్తి స్థాయి హక్కులు పొందిన తర్వాతనే వాటిని ప్రకటించాలని, అప్పుడు



ప్రచురణలకు, ప్రయోగాలకు పూర్తిస్థాయిలో విలువ ఉంటుందన్నారు. ఆవిష్కరణలకు పరిరక్షణ, హక్కులు కలిగి ఉండాలంటే తప్పకుండా మేధో సంపత్తి హక్కులు పొందాలని, రీసెర్చ్ విద్యార్థులు అధ్యాపకులు వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. వి. యామిని మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో, అందరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టించడంలో మేధో సంపత్తి హక్కులు ఎలా కీలక పాత్ర పోషిస్తున్నాయో వివరించారు. మానవ జీవితం మెరుగుపరచడంలో మేధో సంపత్తి హక్కుల చట్టం ప్రాముఖ్యత ఎంతో ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మేధో హక్కుల చట్టం గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి. కృష్ణ , ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీ కె. భద్రాచలం, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు డా యస్ వి రంగారావు, ఐ ఐ సి కన్వీనర్ డాక్టర్ ఎం రామకృష్ణ, మెంబెర్ డాక్టర్ వి విజయలక్ష్మి, ఏ వంశీ సుబ్బరాయన్,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి,ఆంగ్ల విభాగాధిపతి యన్ వి డి దినకరన్ ,అర్థశాస్త్ర విభాగాధిపతి డా సి హెచ్ ఉషారాణి,సి హెచ్ రవికుమార్ ,జి డి శ్రీనివాసరావు,కె శివకృష్ణ,బి రామలక్ష్మి,వి శిరీషా,వి రమేష్ ,దశరథ్,పి దుర్గేశ్వరి,డి మన్మథరావు,బి ఆశాజ్యోతి.పి జోత్స్నశ్రీ ,కె పార్థసారథి తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ మంగళగిరి కార్యక్రమంతో వెయ్యి టన్నుల చెత్త సేకరణ



**మంగళగిరి ఏప్రిల్ 26:–** మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా. నియోజకవర్గంలో నెలరోజులపాటు నిర్వహించిన స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో వెయ్యి టన్నుల చెత్త సేకరణ చేశామని కార్పొరేషన్ కమిషనర్ ఆలింభాష చెప్పారు.రానున్న రోజుల్లో చెత్త రహిత మంగళగిరిగా తీర్చిదిద్దటమే ప్రధాన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నేటితో నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కమిషనర్ ఆలీ భాష మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు సిబ్బందితో కలిసి ప్రతిరోజు స్థానికులకు పరిసరాల పరిశుభ్రత చెత్త సేకరణ పై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని అన్నారు.స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో ప్రధానంగా డ్రైనేజీ క్లీనింగ్, ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్త జంగిల్ క్లీనింగ్ చేయడం జరిగిందని చెప్పారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. నెల రోజులపాటు నిర్వహించిన స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో స్థానిక ప్రజలలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన రావటంతో తడి చెత్త, పొడి చెత్త, వేరు చేసి చెత్త బండికి అందజేస్తున్నారని చెప్పారు. ప్రధానంగా అపార్ట్మెంట్స్, విల్లాస్ ఇతర ప్రదేశాలలో చెత్త సేకరించడంలో కొంత సమయం తీసుకోవాలని కార్మికులకు అవగాహన కల్పించినట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గం లో 200 కిలోమీటర్ల వరకు డ్రైనేజీ క్లీనింగ్ చేయటంతో పాటు ప్రధాన డ్రైనేజీ పూడికలను ఈ నెలలో పూర్తి చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సహకారంతో చెత్త రహిత స్వచ్ఛ మంగళగిరిగా తీర్చిదిద్దటమే ప్రధాన కర్తవ్యం అని కమిషనర్ ఆలిం భాష తెలిపారు.

# నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయండి

- రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి



**రాయచోటి ఏప్రిల్ 26 :–** పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఇంచార్జి ఎస్పీ .ఇ.జి.అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా గ్రేవ్ (తీవ్రమైన) కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో నాణ్యత పెంచాలని, శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు. దొంగతనాలు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో జరిగే నేరాలను అరికట్టడానికి బీట్ పోలీసులు, రక్షక్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిష్కార మార్గాలు చూడాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడానికి నిఘా పెంచాలని, స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు."ప్రజా సమస్యల పరిస్కార వేదిక " కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణమే విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. మహిళలు, బాలికలు, బలహీన వర్గాలపై జరిగే నేరాల పట్ల మరింత సున్నితంగా వ్యవహరించాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, క్రైమ్ మ్యాపింగ్ ద్వారా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హితవు పలికారు.రాజంపేట ఏఎస్పీ శ్రీ.మనోజ్ రామనాథ్ హెగ్డే , సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# శనివారం సందర్భంగా చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం



**పొద్దుటూరు ఏప్రిల్ 26:–** శనివారం సందర్భంగా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద ఆయన చేపట్టిన ప్రజలకు, బాటసారులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదల పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ నిరంతరయంగా ప్రతి శనివారం పేదలకు అన్నదాన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడానికి తన శాయి శక్తుల కృషి చేస్తానని ఆయన వివరించారు. ఇందులో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకొని పేదలకు అన్నదానం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరయంగా చేపడుతున్నామని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్దఅన్నదాన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసుడు, నల్లం రవిశంకర్, డ్రైవర్ బాషా, నేలటూరి దస్తగిరి, సునీల్, గోపవరం సుబ్బరాయుడు, హరీష్, రవి పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో దుబాయ్ బాధితునికి విముక్తి

- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితుని కుటుంబ సభ్యులు



**మంగళగిరి ఏప్రిల్ 26:–** బతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితులు దగా పడ్డామనని ఓ పోస్ట్ పెడితే వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ఐటీ,విద్యాశాఖల మంత్రి లోకేశ్ తనదైన ముద్ర చూపుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన పది నెలల కాలంలో ఎంతో మంది బాధితులను స్వస్థలాలకు చేర్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు.చాలీచాలని ఆదాయాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలి నుంచి గట్టేకేందుకు విదేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. అలాంటి వారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తున్నారు మంత్రి లోకేశ్. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెడితే చాలు మెరుపువేగంతో స్పందిస్తూ గొడ్డు చాకిరీ నుంచి వారికి విముక్తి కల్పిస్తున్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా తెలుగుదేశానికి అనుబంధంగా పనిచేసే ఎన్నారై టీడీపీ బృందాలనూ రంగంలోకి దింపి బాధితులను విదేశీ కష్టాల నుంచి గట్టెక్కిస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ కు చెందిన ఇబ్రహీం ఆర్థిక పరిస్థితి బాగోలేక కుటుంబాన్ని పోషించుకునేందుకు గత కొంతకాలం క్రితం దుబాయ్ వెళ్లాడు. అక్కడ తన కష్టాలను సెల్ఫోన్లో వీడియో తీసి తన కుటుంబ సభ్యులకు, మిత్రులకు పంపాడు. తాజాగా సోషల్‌మీడియా ద్వారా బాధితుడి కష్టాలు తెలుసుకున్న మంత్రి నారా లోకేశ్ ఇబ్రహీం ను క్షేమంగా రాష్ట్రానికి రప్పించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. దీంతో బాధితుడు ఇబ్రహీం కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాశ్మీర్ హత్యాకాండపై న్యాయవాదుల నిరసన ర్యాలీ




**రాయచోటి ఏప్రిల్ 26:–** కాశ్మీర్ లోని రహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దారుణ హత్యకాండకు నిరసనగా రాయచోటి బార్ సోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాయచోటి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఉదయం 10:30 గంటలకు రాయచోటి కోర్టు నుండి న్యాయవాదులు,ప్రజా ప్రజాసంఘాలు, న్యాయవాద గుమస్తాలు కలిసి రాయచోటి ఎమ్మార్వో కార్యాలయం పాత బస్టాండు, నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయుల ఐక్యతను చాటాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సామాన్యులు ఉగ్రవాదుల తూటాలకు బలికాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష, భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, రజక సంఘం నాయకులు, రమేష్,శ్రీనివాసులు, రమణ, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు రమణ, న్యాయవాదులు టీవీ రమణ హ్యూమయున్ భాష, రాజకుమారి చంద్రిక,వరలక్ష్మి, కుశనుమ,నాగాముని, ఖాదర్బాషా, జనార్దన్ రెడ్డి, నిరంజన్, చిన్నయ్య, వీరభద్ర,రామాంజనేయులు, సయ్యద్ బాషా, hidaytulla , అజంతుల్లా, గంప సుబ్బరాయుడు, వెంకటరమణమూర్తి, దేవేందర్ రెడ్డి, శివకుమార్, కేఈటివి రమణ, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు సుబ్బరామయ్య, రాజా,రామకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# జె.సి.ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం




**యాడికి ఏప్రిల్ 26 :–** యాడికి మండలంలోగాంధీ విగ్రహం వద్ద జె.సి. ఫ్యామిలీ. అభిమానుల ఆధ్వర్యంలో చల్లని త్రాగునీరు (ఫిల్టర్ వాటర్) ప్రయాణికుల సౌకర్యార్థం, పాదచారుల కోసం చల్లని ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ. రాంగోపాల్ రెడ్డి , క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో తె.దే.పా. టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తీరం పురం నీలకంఠ, లియో క్లబ్ విశ్వనాథ్, సుభహాన్, మధురాజ్, బద్దల రాముడు, రామచంద్ర, నరసింహ చౌదరి, గుండా నారాయణస్వామి, బద్దెల రాముడు, కూన వెంకటస్వామి,సెల్ పాయింట్ చాంద్ బాషా, కరెంట్ రహమతుల్లా, కూన వెంకటస్వామి, వంకం నాగరాజు, ఫైబర్ చందు, ఫిరోజ్ భాషా, లియో బాబు,లియో కుమారస్వామి, లియో యువరాజ్, లియో నరేష్, కోటవీధి షేక్ష , వాల్మీకి రవి, వాల్మీకి పాండు, నీలకంఠారెడ్డి, హాజీ పిరా,సఫారే కుమార్, పల్లా శివ, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జె.సి. అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మే 10 నుండి 12వ తేదీ వరకు దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవాలు

**తిరుపతి ఏప్రిల్ 26:** దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మే 10 నుండి 12వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. స్వామి, అమ్మవార్లు ఆలయ పుష్కరిణిలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందులో భాగంగా మే 10న శ్రీ కృష్ణ సమేత గోదాదేవి మూడు చుట్లు, మే 11న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఐదు చుట్లు, మే 12న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఏడు చుట్లు తెప్పలపై తిరిగి కనువిందు చేయనున్నారు ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# శరవేగంగా చిలువూరు కంఠంరాజు కొండూరు తారు రోడ్డు నిర్మాణ పనులు



**మంగళగిరి ఏప్రిల్ 26 :–** చిలువూరు కంఠం రాజు కొండూరు మధ్య రోడ్డు సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి స్పందించారు.పనులు ప్రారం భించాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేయ డంతో పనులను శరవేగంగా నిర్వహిస్తున్నారు. దీంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు వాహనదారులు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 80 లక్షల నిధులను వెచ్చించారు. నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధిని కొనియాడుతున్న ప్రజలు.

# ఆర్టీసీ డిపో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఆర్టీసీ డిపోలో మొక్కలు నాటిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, ఏప్రిల్ 26:–** ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మడకశిర ఆర్టీసీ డిపోను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ తిప్పే స్వామి, ఎమ్మెల్యే రాజుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డిపోలో పనిచేస్తున్న వారికి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆర్టీసీ డిపో ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**రాయచోటి ఏప్రిల్ 26:–** రామాపురం మండలం, బండపల్లి సమీపంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు, బొలెరో ఢీకొని 14, మందికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన వారిని వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను శనివారం ఉదయం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 27 ఏప్రిల్ 2025



## పరస్పర సహకారం ఉంటే విజయాన్ని అందిపుచ్చుకోవచ్చు



**పతికొండ ఏప్రిల్ 26:–** ఏ శాఖలో నైనా ఆ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు ఉన్నప్పుడే సమస్యలనైనా అధిగమించి ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని డిప్యూటీ ఎంపీడీవో నర్సింలు అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు స్వీకరించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పై అధికారులు కిందిస్థాయి అధికారులతో మమేకమై ఎలాంటి పనునైనా పూర్తి చేసేందుకు వీలుంటుంది అన్నారు. అందుకు ఉదాహరణ డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దృశ్యాలు కప్పి పూలమాలల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ రూరల్ సిఐకు ప్రశంసా పత్రం



**పత్తికొండ ఏప్రిల్ 26:–** విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, కేసుల పరిష్కార విషయంలో చాకచక్యంగా వ్యవహరిస్తూ, ప్రజల సేవలో మంచి పేరు తెచ్చుకున్న పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ కు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం అందజేశారు. శనివారం కర్నూల్ లో నిర్వహించిన జిల్లా పోలీసుల సమీక్ష సమావేశంలో ఈ సందర్భంగా ఎస్పి విక్రాంత్ పాటిల్ విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందిని గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా పత్తికొండ రూరల్ సీఐ కు రక్షణ పత్రం రావడం అభినందనీయమని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిఎస్పి వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై సమన్వయ సమావేశం



**తొండూరు ఏప్రిల్ 26:–** మండల పరిధిలోని ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ మరియు వెలుగు డి ఆర్ డి ఏ శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండలకేంద్రంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడం జరిగింది వ్యవసాయశాఖ అధికారులు వెలుగు సిబ్బంది అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది కార్యక్రమం లో ఎంఏఓ మధుసూదన్ రెడ్డి , ఏపిఎం వెంకటనారాయణ , మాస్టర్ ట్రైనర్ కె నాగ సుబ్బరాయుడు,యూనిట్ ఇంచార్జ సుదీర్ కుమార్,మెంటారు పావని , సీసీలు ఆంజనేయులు, వీరమోహన్, జిలాని అకౌంటెంట్ హరి ఆర్ ఎస్ కె ఇంచార్జి సతీష్ ఐ సి ఆర్ పి లు, ఎన్ ఎఫ్ ఐ లు, ఎంఎస్ఓవి లు వివో ఏ లు ప్రకృతి వ్యసాయ రైతులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ - వ్యక్తి మృతి

**తొండూరు ఏప్రిల్ 26 :–** మండల పరిధి లోని ఇనగలూరు గ్రామంలో నివసిస్తున్న బొగ్గుల పెద్ద గంగిరెడ్డి వయస్సు 67 సం ఇనగలూరు గ్రామంనుంచి తన పొలం వైపు వెళ్తున్న అగడూరు రోడ్డు నందు తన తోట వద్దకు ఉదయం సమయంలో నడుచుకుంటూ వెళ్తుండగా వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొని తల కు పెద్ద దెబ్బ తగలడంతో తల భాగం దెబ్బతినడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ప్రమాదంలో పెద్ద గంగిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. సంఘటన జరిగిన తర్వాత పులివెందుల ఏరియా ఆసుపత్రిలో



పోస్టుమార్టం చేశారు. ఈ విషయంపై తొండూరు మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ఆర్థిక అభివృద్ధికి, సాంస్కృతిక పరిరక్షణకు పర్యాటక రంగం అభివృద్ధి కీలకం

● జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ఏప్రిల్ 26:–** అన్నమయ్య జిల్లా ఆర్థిక అభివృద్ధికి మరియు సాంస్కృతిక పరిరక్షణకు పర్యాటక రంగం అభివృద్ధి కీలకమని, ముఖ్యమైన పర్యాటక కేంద్రాలలో హోం స్టేల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం ప్రారంభిస్తూ జిల్లాలో చేపడుతున్న వివిధ పర్యాటక ప్రాజెక్టులకు భూమి కేటాయింపు, ఒక జిల్లా ఒక పర్యాటక ప్రాజెక్టు కింద జిల్లాలో చేపట్టబోయే ప్రాజెక్టు, హార్సీ హిల్స్ లో చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులు, అన్నమాచార్యుల వారి గురించి మరియు అన్నమాచార్య కీర్తనలను ప్రచారం చేయడం, రాయచోటిలో శిల్పారామ నిర్మాణంలో ప్రగతి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయచోటి పీలేరు మరియు రాజంపేటలలో నిర్మించబోయే మూడు నక్షత్రాల హోటళ్లకు ఒక్కొక్క చోట గుర్తించబడిన 5 ఎకరాల భూములను పర్యాటక శాఖకు అప్పగించే దిశగా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్లను ఆదేశించారు. హార్సిలీ హిల్స్లోగిరిజన కార్పొరేషన్ వారు అరకు కాఫీ కోసం గుర్తించిన స్థలాన్ని గిరిజన కార్పొరేషన్కు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మదనపల్లె సబ్ కలెక్టర్ను ఆదేశించారు. హార్సీ హిల్స్ లో లేపాక్షి స్టాల్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి పర్యాటక శాఖకు అందజేయాలని ఆదేశించారు. స్వయం సహాయక బృందాలతో హోమ్ స్టే లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పిడి డిఆర్డిఏను ఆదేశించారు. హోమ్ స్టే లను గుర్తించిన అనంతరం ఓయో మరియు ఇతర ఆన్లైన్ వెబ్సైటులకు లింక్ చేసి పర్యాటకులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గుర్రంకొండ ఫోర్ట్, హార్సీ హిల్స్, వెలిగల్లు, కోడూరులోని రెడ్ వుడ్ పార్క్, తదితర పర్యాటక ప్రదేశాలలో సానిటరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసేందుకు ఒక్కొక్క చోట ఒక్కో సెంటును పర్యాటక శాఖకు అందజేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాయచోటి దగ్గర నిర్మించబడుతున్న శిల్పారామం నిర్మాణంలో పురోగతి సాధించాలని పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్ మరియు నైదియా దేవి, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఏపీ టిడిసి ఈ ఈ సుబ్రహ్మణ్యం, జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ ఏపీఎస్ఆర్టీసీ జిల్లా అధికారి రాము, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, మదనపల్లె మున్సిపల్ కమిషనర్ ప్రమీల, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ ఇంటి దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

● యూట్యూబ్‌లో చూసి తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనం చేసే నిందితులు



**కర్నూలు ఏప్రిల్ 26:–** ఈ13వ తేదిన కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని సాయివైభవ్ నగర్ లో నివశిస్తున్న ఆర్టిసి డిపో – 1 మేనేజర్ సర్దార్ హుస్సేన్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో కర్నూలు పోలీసులు దొంగలను పట్టుకొని దొంగలించబడిన సొత్తు మొత్తం స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పార్టీలు విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలను వెల్లడించారు. ఆర్టీసి డిపో –1 మేనేజర్ సర్ధార్ హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదారాబాద్ కు ఒక ఫంక్షన్ నిమిత్తం వెళ్ళిన సంధర్భం చూసుకొని షేక్షావలి (స్పైస్ డాభా లో పని చేసే యువకుడు), తనతో పాటు చట్టం తో విభేదింఛిన 5 మంది బాలురును జత చేసుకుని ఎలాగైనా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో యూట్యూబ్ లో వీడియోలు చూసి తాళంను విరగగొ ట్టుటకు వీలుగా ఒక నూనె ను, ఒక రంపమును, ఇనుపరాడ్డు ను సిద్ధం చేసుకుని 2 మోటారు సైకిళ్ళ మీద సాయి వైభవ్ నగర్ కు రాత్రి 1 గంటకు చేరుకున్నారు. చుట్టు ప్రక్కల ఎవరు గమనించడం లేదని తెలుసుకుని ప్రధాన ద్వారంలోని తాళం ను నూనె పోసి మరి శబ్ధం రాకుండా విరగొట్టి ఇంట్లో కి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న 20 లక్షల విలువైన సుమారు 27 తులాల బంగారం ఆభరణాలు, మరియు 35 తులాల వెండి ఆభరణములు దొంగలించి మోటార్ సైకిళ్ళ పై పారి పోయి, దొంగలించిన సోత్తులను భాగాలు వేసుకుని పంచుకున్నారు. మరుసటి దినం దొంగతనం జరిగిన విషయం తెలుసుకుని డిపో మేనేజర్ 13 వ తేదిన ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీ టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 147/2025 క్రింద కేసు నమోదు చేశారు. సాంకేతిక ఉపకరణాల సహాయంతో దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ సబ్ డివిజన్ పోలీసులు ఈ కేసు ను చేధించేందుకు పోలీసు బృందాలు ఏర్పడి సవాలుగా తీసుకుని కేసును త్వరితగతిన ఛేదించేందుకు కృషి చేశారు. పూర్తి సమాచారం మేరకు కర్నూలుకు చెందిన షేక్షావళి మరియు అతనితో పాటు 5 గురు బాలురను 25వ తేదీ శుక్రవారం న నంద్యాల చెక్ పోస్టు దగ్గర ఉన్న కేంద్రీయ విద్యాలయం దగ్గర అదుపులోకి తీసుకుని వారిని సోదా చేయగా వారి వద్ద నుండి దొంగతనం చేసిన సొత్తు ను పూర్తి గా స్వాధీనం చేసుకోవడం జరిగింది అని తెలిపారు. వారి వద్ద నుండి దొంగతనానికి వాడిన రంపం, రాడ్డు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో వారి గురించి విచారించగా ఇద్దరు బాలురు ఇంతకు ముందే 2 దొంగతనాలలో పాల్గొన్నట్టుగా తెలిసింది అన్నారు. పై బాలురు అందరూ పాఠశాలలకు వెళ్ళకుండా డ్రాప్ అవుట్ అయి మెకానిక్ షెడ్లలోనూ అల్లరి , చిల్లరగా తిరుగుతూ, జల్సాలకు అలవాటు పడినట్లు గుర్తించామని తెలిపారు. పై వారిని సంబంధిత న్యాయస్థానాల ముందు హజరు పరిచమన్నారు. రికవరీ చేసిన సొమ్మును డిపో మేనేజర్ కు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి , బాగా ప్రతిభ కనబరిచిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ పియస్ సిఐ శేషయ్య, కర్నూలు ఒన్ టౌన్ అడిషనల్ సిఐ నాగ శేఖర్ , హెడ్ కానిస్టేబుల్స్ చెంచన్న, సుంకన్న, రంగారావు, కానిస్టేబుల్స్ నాగరాజు, కిశోర్, నాగేశ్వరరావు, చంద్రబాబు నాయుడు, నాగరాజు, తిరుమలేష్, పరశురాముడు, వీర బాబు లకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రివార్డులు అందజేశారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పాల్గొన్నారు.

## మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యుల సేవ అనిర్వచనీయం

● జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రాయచోటి, ఏప్రిల్ 26:–** మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యుల సేవ అనిర్వచనీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ పశువైద్యుల సేవలను గౌరవించడం మరియు పశువుల ఆరోగ్య సంరక్షణలో వారి పాత్రను గుర్తించడానికి ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి శనివారం రోజున జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయము మరియు పశు పోషణ అని పేర్కొన్నారు. పశు పోషణలో రైతులకు గొర్రెలు, మేకలు, పందుల మాంసం, కోళ్ల నుంచి గుడ్లు, మాంసం ఉత్పత్తితో పెంపకందారులకు ఆదాయం లభిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొన్ని కోట్ల మూగజీవాలకు పశువైద్య సిబ్బందే కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. పశు ఆసుపత్రుల్లో మందులు పంపిణీ చేయడంతో పాటు వాటి పునరుత్పత్తికి కృత్రిమ గర్భధారణ, శస్త్రచికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, సంచార వాహనాల ద్వారా పశువులకు ఇంటి వద్దే అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు. మూగ జీవాలను చీదరించుకోకుండా విశిష్ఠ సేవలు అందిస్తున్న పశు వైద్యులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ పశు వైద్యులు కేవలం జంతు వైద్యులు మాత్రమే కాదని, ప్రజారోగ్య రక్షణలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని కొనియాడారు. పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజారోగ్యం బాగుంటుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజలు మరియు పశువులు కలిసి జీవించడం జరుగుతుందని, పశువుల ఆరోగ్యం బాగుంటేనే గ్రామీణ ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు. తనకు స్వతహాగా మూగజీవాలంటే ప్రేమ అని, తనకు కూడా పశు వైద్య అంటే ఇష్టమని అయితే అనుకొని పరిస్థితులలో రెవెన్యూ శాఖ అధికారిగా పనిచేస్తున్నానన్నారు. మూగజీవాలు కేవలం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మాత్రమే సేవలందించడం లేదని, పోలీసు శాఖ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై మాట్లాడుతూ మూగజీవాల సంరక్షణలో ఉన్న పశుసంవర్ధక శాఖ అధికారిగా ఉన్నందుకు, మరియు వాటి సంరక్షణ మరియు పోషణలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పశువైద్య దినోత్సవాన్ని యానిమల్ హెల్త్ టేక్స్ ఎ టీంలి" అనే దీంతో జరుపుకుంటున్నామన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లుగా.... ఒక దేశ నైతిక అభివృద్ధి ఆ దేశ పశువుల పట్ల ప్రజలు ప్రవర్తించే విధానంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏ దేశమైనా ఆర్థిక అభివృద్ధి తో పాటు నైతిక అభివృద్ధి సాధించినప్పుడే అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించబడుతుందన్నారు. నైతిక అభివృద్ధి సాధించాలంటే పశువుల పట్ల మానవతా దృక్పథంతో ఉండాలనన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, మదనపల్లి, రాజంపేట, రాయచోటి ఉపసంచాలకులు సత్యనారాయణరావు, విజయభాస్కర రావు,విజయకుమార్, మరియు సహాయ సంచాలకులు, జిల్లాలో పనిచేస్తున్న పశు వైద్యులు మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డిఎ ప్రభుత్వం కులగణనలో కుల గణన చేపట్టాలి

● డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్

**కడప ఏప్రిల్ 26:–** బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జనగణనలో కులగణన చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశాని ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ అధ్యక్షత వహించారు. ఎన్డిఎ ప్రభుత్వం కులగణన లో కులగణన చేపట్టాలని,బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కడపలో జరగబోయే మహానాడులో రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ కులగణన పై స్పష్టమైన ప్రకటన చేయాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్, ఏ, సత్తార్,సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక సీమ కన్వీనర్ కారు ఆంజనేయులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ,వైయస్ఆర్సీపీ జిల్లా నాయకులు నాగరాజు, శివరాం, జనసేన నాయకులు జీవీ రమణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, వెంకట కృష్ణ యాదవ్, జాతీయ బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బీసీ రమణ, మహాజనరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంఘటి మనోహర్, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు, రాయలసీమ ఉమెన్ రైట్స్ కన్వీనర్ జేవి రమణ, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సి ఆర్ వి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు తిరుమలేష్,ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, లోక్ సత్తా పార్టీ దేవర శ్రీకృష్ణ, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి మనోజ్, నిరుద్యోజేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్, బ్లడ్ టు లివ్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టుబోగుల పవన్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్యవం శం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీర భాస్కర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు మణికుమార్ , మహిళా సంఘం నగర కార్యదర్శి భాగ్యలక్ష్మి, బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నాయకులు శివ, రసూల్, రాము, నవీన్ తదితర నేతలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ దేశ జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీ కులాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య పరంగా, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారు దీనికి ప్రధాన కారణం ఈ దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులదే. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీలను పావులుగా వాడుకొని, బీసీ ఓట్లు వేసుకునే దిశగా అడుగులు వేస్తూ సిట్ల కేటాయింపుల్లో దగా మోసం చేస్తున్నారు. కుల జనగణన చేపట్టాలని,బీసీ కులాలకు 52శాతం రిజర్వేషన్లు, జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి. సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశాలలో సమానత్వం కోసం బీసీలు ఐక్యంగా ఉద్యమానికి నడుం బిగించాలని తెలిపా రు. 1930 నుండి ఇప్పటివరకు కులగణన లో జరగనే లేదంటే పాలకులకు బీసీలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు 10 సంవత్సరాలకు ఒకసారి బీసీల లెక్కలు తేల్చాల్సిన ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం బాధ్యతారహిత నిదర్శనం అన్నారు చెట్లకు, పుట్టలకు, సింహాల కు, పులులకు లెక్కలు ఉన్నాయి గాని బీసీల లెక్కలు మాత్రం ప్రభుత్వాల దగ్గర లేకపోవడం అన్యాయ మన్నారు అభివృద్ధి సామాజిక న్యాయం రాజ్యాధికార దిశగా భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.



# కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?



రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అండదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే దోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్దంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.


# ఆత్మరక్షణలో పాక్ నేతలు




- సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల
- తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

**ఇస్లమాబాద్,ఏప్రిల్26:** పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి



- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

**ఇస్లామాబాద్,ఏప్రిల్26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

# ధర్మరక్షణ మన శ్వాస కావాలి! ( ఆధ్యాత్మికం చింతన)

**తిరుమల,ఏప్రిల్26:** ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. ధర్మ రోణ అన్నది నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు. అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్థిల్లుతుంది. సత్పురుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.



# ధోనీని బ్లేమ్ చేయొద్దు!

**సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు: మాజీ ప్లేయర్ సురేశ్ రైనా**

2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరింలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌వలో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు"కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్?లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.

# చెన్నైపై విజయంతో హైదరాబాద్ ముందడుగు

**- ప్లేఆప్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ గెలవాల్సిందే**



ఐపీఎల్ తాజా సీజన్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న రెండు జట్లు తలపడగా వాటిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ గెలిచి కాస్త పరువు నిలబెట్టుకోంది. సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ మరో ఓటమిని ఖాతాలో వేసుకుంది. ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయింది. ఏ రకంగా చూసినా కూడా ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయదు. హైదరాబాద్ గెలిచినా కూడా ప్లేఆఫ్స్ అవకాశాలు కూడా కష్టంగానే ఉన్నాయి. కానీ అవకాశాలను మెరుగుపర్చుకుంది. 5 వికెట్ల తేడాతో చెన్నైపై హైదరాబాద్ విజయం సాధించింది.సొంత గడ్డపై జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ అతి కష్టంగా 154 పరుగులు చేసి ఒక బంతి మిగిలి ఉండగానే ఆలౌటైంది. బ్యాటింగ్ ఫామ్‌లో లేకపోవడంతో వరుస ఓటములు ఎదుర్కొంటున్న జట్టు ఈ మ్యాచ్‌లోనూ భారీ స్కోర్ చేయలేదు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయకపోవడం విశేషం. షేక్ రషీద్ గోల్డెన్ డకౌట్ కాగా.. ఆయుశ్ మాత్రే 30 పరుగులతో సత్తా చాటగా.. సామ్ కరన్ (9), శివమ్ దూబే (12), కెప్టెన్ ధోనీ (6), అన్షుల్ (2), నూర్ అహ్మద్ (2) అతి తక్కువ పరుగులు చేశారు. డేవాల్డ్ బ్రేవిస్ 42 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలవగా.. అతడికి కొంత సహకరించిన దీపక్ హుడా 22 పరుగులు చేశాడు. విజయం కోసం ఎదురుచూస్తున్న సన్‌రైజర్స్ బౌలర్లు ప్రత్యర్థిని భారీ పరుగులు చేయకుండా నియంత్రించారు. దాదాపుగా అందరూ బౌలర్లు చక్కటి బౌలింగ్ వేసి స్కోర్ బోర్డుకు కళ్లెం వేసి చివరకు ఆలౌట్ చేశారు. హర్షల్ పటేల్ అద్భుతంగా బౌలింగ్ వేసి నాలుగు వికెట్లను పడగొట్టి చెన్నై బ్యాటర్లను ఊచకోత కోశాడు. కెప్టెన్ కమిన్స్, జయదేశ్ ఉనద్కట్ తలా రెండు వికెట్ల చొప్పున తీయగా.. మెండీస్, షమీ ఒక్కో వికెట్ పడగొట్టారు.చెన్నై నిర్దేశించిన తక్కువ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల నష్టానికి 18.4 పరుగులు చేసి ఛేదించింది. గెలుపు నల్లేరుపై నడక అయినా కూడా కొంత కష్టపడి గెలిచింది. అభిషేక్ శర్మ ఒక్క పరుగు తీయలేకపోగా ట్రావిస్ హెడ్ 19 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ 44 పరుగులతో భారీ స్కోరర్‌గా నిలవగా.. క్లాసెన్ 7 పరుగులకే ఔటయ్యాడు. అనికేత్ వర్మ 19 పరుగులు చేయగా.. కమిందు మెండిస్ 32లి పరుగులతో చెలరేగి ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. నితీశ్ కుమార్ 19లి పరుగులు చేశాడు. చెన్నై బౌలర్లు చక్కటి బౌలింగ్ వేసినా కూడా జట్టును ఓటమి నుంచి కాపాడలేకపోయారు. వికెట్లు తీయడానికి చాలా కష్టపడినా కూడా ప్రత్యర్థి బ్యాటర్లు గ్రౌండ్‌లోనే ఉండిపోయారు. చెన్నై తరఫున నూర్ అహ్మద్ 2 వికెట్లు తీయగా.. అన్షుల్, ఖలీల్ చెరో ఒక్కో వికెట్ తీశారు.ఈ సీజన్‌లో అత్యంత పేలవ ప్రదర్శన చేస్తున్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్. 9 మ్యాచ్‌లు ఆడి 2 విజయాలు.. 7 ఓటములతో చెన్నై సూపర్‌కింగ్స్ చివరి నుంచి మొదటి స్థానంలో కొనసాగుతోంది. ఈ ఓటమితో ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన చెన్నై ఈ టోర్నీలో ఏ లెక్కల పరంగా చూసినా చెన్నై తదుపరి దశకు చేరదు. ఓటముల్లో చెన్నైతో పోటీ పడుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ విజయంతో కాస్త మెరుగుపడింది. 9 మ్యాచ్‌లు ఆడి మూడింట విజయం సాధించి.. 6 మ్యాచ్‌లను కోల్పోయిన సన్‌రైజర్స్ పరిస్థితి కొంత మెరుగుపడింది. ప్లేఆప్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ తప్పక గెలవాల్సిందే. కానీ ప్రత్యర్థి సొంత గడ్డలో ఓడించి హైదరాబాద్ సత్తా చాటింది.

# సాయి కిశోర్ ప్రదర్శన నన్ను బాగా ఆకట్టుకుంది

**- కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది**

**-ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి**

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు.గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. "కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు," అని వెట్టోరీ పేర్కొన్నాడు.ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. "అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను." అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది.

# పాకిస్థాన్‌తో క్రికెట్ రిలేషన్స్ అన్నీ తెంచుకోవాలి

**- భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ**



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ అన్నాడు. పాకిస్థాన్‌తో అన్ని క్రికెట్ సంబంధాలను భారత్ తెంచుకోవాలని తేల్చి చెప్పాడు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదన్న గంగూలీ, ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని పేర్కొన్నాడు. ఈ అంశంలో భారత్ తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించాడు. ఇదిలా ఉండగా, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకుంటంది భారత్?. క్రీడల్లోనూ అదే పంథా కొనసాగుతోంది. ఇటీవల బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఎప్పుడూ పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీసులను ఆడబోమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేశారు.చివరగా 2008లో టీమ్?ఇండియా పాకిస్థాన్‌కు వెళ్లింది. చివరిసారిగా 2012-13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాకిక్ష సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి.కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై ప్రపంచవ్యాప్తంగా స్పందనలు వస్తున్నాయి. పాక్? క్రికెటర్? డానిష్ కనేరియా స్పందించి ఆ దేశ తీరును ఎండగట్టాడు. అయితే అతడు మినహా పాకిస్థాన్ క్రికెటర్లు ఎవరూ స్పందించలేదు. గత ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మాత్రం భారత్‌పై అవాకులు చవాకులు పేల్చారు. టోర్నీనే బహిష్కరించాలంటూ పెద్ద మాటలు చెప్పారు. ఇప్పుడు మాత్రం కనీసం ఖండిస్తూ ఒక్క ప్రకటన కూడా చేయలేదు.




# ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్‌లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్?రైజర్స్? హైదరాబాద్?తో జరుగుతున్న మ్యాచ్?లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్?లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్?లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్?రైజర్స్?తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్?ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్?గా నిలిచాడు. ఈ లిస్ట్?లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్?లతో టాప్?లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్?తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్?కు టీ20 వరల్డ్?కప్ అందిచిన భారత తొలి కెప్టెన్?గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్?లో చెన్నైకు కెప్టెన్?గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్?గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్?లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్? కెరీర్?లో 273 మ్యాచ్?లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్?తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్?రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్?ను ఎస్?ఆర్?హెచ్? 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండీస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కత్?తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.



# అభిషేక్ ఫీల్డింగ్‌లో అదరగొడుతున్నాడు

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరబాద్ తరఫున ఆడుతోన్న అభిషేక్ శర్మ .. ఈ సారి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఇంకా చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో 26.67 సగటుతో, 180.45 స్ట్రైక్ రేటుతో 240 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. అయితే సాధారణంగా అభిషేక్ శర్మ అనగానే టక్కున గుర్తొచ్చేది.. విధ్వంసకర బ్యాటింగ్. కానీ ఈ సారి మాత్రం అతడు ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు.తాజాగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన 43వ మ్యాచులో ఈ ఆల్ రౌండర్.. తన మాస్టర్ క్లాస్ ఫీల్డింగ్ ప్రదర్శనతో మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. ఏకంగా నాలుగు కీలక క్యాచులు పట్టుకుని, సీఎస్కేను 19.5 ఓవర్లలోనే 154 పరుగులకు కట్టడి చేయడంలో కీలకంగా వ్యవహరించాడు. అతడి ప్రదర్శన కేవలం సీఎస్కేను కట్టడి చేయడమే కాదు.. తప్పక గెలవాల్సిన మ్యాచును పూర్తిగా ఎస్ఆర్‌హెచ్ కంట్రోల్ లోకి తీసుకొచ్చాడు.ఈ మ్యాచులో షేక్ రషీద్, శివమ్ దూబె, దీపక్ హుడా, ధోనీ క్యాచులను పట్టుకున్నాడు అభిషేక్ శర్మ. స్లిప్, లాంగ్ ఆన్, పాయింట్, లాంగ్ ఆఫ్ పొజిషన్స్ లో నిలబడి ఈ క్యాచులను అందుకున్నాడు. తద్వారా ఐపీఎల్ లో సీఎస్కేపై అత్యధిక క్యాచులు అందుకున్న ఫీల్డర్ గా నిలిచాడు. మొత్తంగా ఈ ఐపీఎల్ సీజన్ లో 22 క్యాచులు పట్టుకోగా.. అందులో నాలుగు క్యాచులు సీఎస్కేతో తాజాగా జరిగిన ఈ మ్యాచులోనే అందుకోవడం విశేషం. ఐపీఎల్ లో అతడి మొత్తంగా క్యాచింగ్ ఎఫిషియన్సీ 71 శాతం ఉండగా, ఈ సీజన్ లో మాత్రమే 71.4 శాతం ఉండటం గమనార్హం.అంతకుముందు ఏబీ డివిలియర్స్ (దిల్లీ క్యాపిటల్స్, జొహన్నెబర్గ్ 2009), ఆర్పీ సింగ్ (డీసీహెచ్, చెన్నై, 2010), ఏంజెలో మ్యాథ్యూస్ (పీడబ్ల్యూఐ, చెన్నై 2012), రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్, బెంగళూరు, 2012).. సీఎస్కేపై తలో మూడు క్యాచులు పట్టుకున్నారు.సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. అభిషేక్ శర్మ క్యాచులు గురించి మాట్లాడుతూ.. "అతడు తన క్యాచులతో మమ్మల్ని ఉత్తమ స్థానంలో ఉంచాడు. నిజంగా చెప్పాలంటే, అవి ఎంతో ఒత్తిడి క్యాచులు. కానీ అతడు ఎంతో జాగ్రత్తగా వాటిని ఒడిసిపట్టుకున్నాడు." అని అన్నాడు.



# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

**• సన్నాహాల్లో మూవీ బృందం**




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

## సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం

ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిపిస్తున్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదురయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలినవారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను



ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు. మా గురించి ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు. సోషల్‌మీడియాలో నా పోస్టులకు ఆమె గురించి కామెంట్స్ పెట్టేవారు. ఆ సమయంలో నేను ఎంతో బాధపడ్డా. ఆ షో తర్వాత ఆమె ఎవరో కూడా నాకు తెలియదని ఆయన వెల్లడించారు. ఇండస్ట్రీలో ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్‌తో తనకు పడదని వచ్చిన వార్తలపై మాట్లాడుతూ.. అందులో నిజం లేదన్నారు. అందరితోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు. మేమంతా మంచిగానే ఉంటాం. కలిసినప్పుడు మాట్లాడుకుంటాం. మేము సరదాగా మాట్లాడు కుంటున్న ఫొటోలు కూడా చాలా సందర్భాల్లో బయటకు వచ్చాయి. కాకపోతే, బయటవాళ్లు మాత్రం మా మధ్య ఏవో గొడవలు ఉన్న ట్లు-మాట్లాడు కుంటున్నారంతే' అని శేఖర్ మాస్టర్ స్పష్టతనిచ్చారు.




# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్టులు

**- థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై**

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్టులు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ-షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.



# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

**• సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం**

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# అమ్మా,నాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

**• నటి శృతిహాసన్ మనోగతం**



తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీక్రి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీక్రి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీక్రి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను' అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# రామ్ చరణ్ మైనపు విగ్రహం లాంచ్‌కి టైమ్ ఫిక్స్.. ఎక్కడ అంటే..!



చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీ కావడం ఖాయం అని అంటున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656